కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 18, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## జాతీయ రెజ్లింగ్ పోటీల్లో విజేతగా నిలవాలి



2లో...

# గడువులోపు గగనమే



**విద్యుత్ సిబ్బందికి గృహజ్యోతి నమోదు బాధ్యతలు**

**రేషన్, ఆధార్ కార్డు, సెల్ నంబర్ తప్పనిసరి**

**అద్దెకుంటున్న వారి వివరాలు సైతం నమోదు**

**ఉచితంపై జిల్లాలో అధికారుల బిజీబిజీ**

**రేపటి వరకే గడువు**

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గృహజ్యోతి పథకం అమలుకు అడుగులు పడుతున్నాయి. వేసవికి ముందే 200 యునిట్లలోపు విద్యుత్ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం చల్లటి కబురు చెప్పేందుకు సిద్ధమవుతోంది. గృహజ్యోతి అర్హుల వివరాల సేకరణ పక్రియను జిల్లా వ్యాప్తంగా అధికారులు ప్రారంభించారు. ఇందుకు కోసం అర్హుల వివరాల సేకరణకు స్పాట్ బిల్లింగ్ కార్మికులు, ఉద్యోగులను సిద్ధం చేశారు.

2 లో..

## క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి



2లో...

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. 7 నుండి 14 వరకు న్యూఢిల్లీ మూడవ ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో విజేతలయిన విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలలో జిల్లాకు చెందిన ఎం.సాయి సృజన్, ఎ.హర్షిత్‌లు బంగారు మెడల్స్ సాధించారని, సారంగాపూర్ మండలం కెజిబివి స్కూల్‌కు చెందిన డి.నిత్య, డి.రిష్మిత, ఎస్.సుప్రియ, అన్సు మిత్ర రజిత పథకాలు సాధించారని, బుగ్గారం మండలం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఎన్.హారీష్, రాయికల్ మండలంకు చెందిన పి.కృష్ణకాంస్య పథకాలను సాధించారని తెలిపారు.



8లో...

## దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను పటిష్టపర్చాలి

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**- నేర సమీక్షలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : జిల్లాలో చోటు చేసుకుంటున్న దొంగతనాలపై పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తూ దొంగతనాలను అరికట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశించారు.

## ఆపరేటింగ్ మైక్రోస్కోప్‌ను ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేఖర్ ఉదార నేత్ర వైద్యశాలలో ఆపరేటింగ్ మైక్రోస్కోప్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని పలు విభాగాలను చూసి మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. ఆసుపత్రి ఆవరణ చక్కగా మెయింటైన్ చేస్తున్నారని, నాణ్యతతో కూడిన వైద్యం పేదలకు అందిస్తున్నందుకు అభినందించారు.



2 లో..

# గడువులోపు గగనమే

మొదటి పేజీ తరువాయి..

**ఇవి తప్పనిసరి..** విద్యుత్ సిబ్బంది వివరాలు నమోదు చేసుకునేందుకు వచ్చినప్పుడు వినియోగదారులు తమ ఆధార్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్లు స్లిప్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఇటీవల ప్రజాపాలన అభయహస్తం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ సిబ్బందికి ప్రస్తుతం విధిగా వివరాలు అందజేయాలి. వినియోగదారులు దరఖాస్తు సమయంలో పొరపాటుగా వివరాలు అందజేసినా ఈ సమయంలో ఆయా వివరాలు సరిచేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఒకే ఇంట్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ మీటర్లు ఉన్నా ఒకే మీటర్ ఈ పథకం వస్తుంది. ఒక వేళ ఆదే ఇంట్లో ఎవరైన అద్దెకు ఉంటే వారు వినియోగస్తున్న యూనిట్లు కూడా నమోదు చేస్తారు. ఒకే ఇంట్లో రెండు మీటర్లుండి కుటుంబ సభ్యులు వేర్వేరుగా ఉంటే రెండింటి వివరాలు సేకరిస్తారు.

**మార్గదర్శకాలు వస్తేనే స్పష్టత..** జిల్లాలో గృహజ్యోతి పథకం కింద విద్యుత్ వినియోగదారుల వివరాల నమోదు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వస్తేనే స్పష్టత వచ్చే అవకాశముంది. తాజాగా విద్యుత్‌శాఖ వినియోగదారుల నుంచి రేషన్, ఆధార్, మొబైల్ నెంబర్ల అనుసంధానంతో గృహ వినియోగదారుల అందరికీ 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్ అందుతుందా లేదా రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే వర్తింపజేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయం మేరకు ఆధారపడి ఉంది.

# ఆపరేటింగ్ మైక్రోస్కోప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

మొదటి పేజీ తరువాయి..



చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో దొరికే సేవలు అత్యంత చౌకగా లభిస్తున్నాయని, డబ్బులు పెట్టి చేయించుకునే కేట్రాక్టు ఆపరేషన్‌లు అత్యంత తక్కువ ధరలో లభిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు కంటి పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలియజేశారు. ప్రతివారం నాలుగు ఉచిత కంటి చికిత్స శిబిరాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకునే రోగులకు ఉచిత రవాణా, ఉచిత భోజన సౌకర్యం కొరకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. కేట్రాక్టు ఆపరేషన్‌లతో పాటు రెటిన, గ్లాకోమా, మెల్ల కన్ను లాంటి సేవలు లభిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, కార్యదర్శి ప్రకాష్ హోల్ల, కార్యవర్గ సభ్యులు డాక్టర్ టీ.మురళీధర్‌రావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, రాగి శ్రీనివాస్, డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదమ్ములు మోసం చేశారంటున్న ఇద్దరు మహిళలు

**ఇంటి ఎదుట బైఠాయింపు-గంగిపల్లిలో ఇరువర్గాల మధ్య గొడవ**

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రేమ పేరుతో అన్న, ఎవరికి తెలియకుండా సహజీవనం తమ్ముడు ఇద్దరు అన్నదమ్ములు తమని మోసం చేశారంటూ ఇద్దరు మహిళలు అన్నదమ్ముల ఇంటి ఎదుట బైఠాయించి తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లికి చెందిన గుడిసెల రమేష్, వెంకటేష్ అనే ఇద్దరు అన్నదమ్ములపై ఆరోపణలు చేస్తూ ఇద్దరు మహిళలు ఆందోళన చేపట్టారు. బాధితుల కథనం ప్రకారం వెంకటేష్(తమ్ముడు)హైదరాబాద్‌లోని మియాపూర్ ప్రాంతంలో ఉండేవాడు. అదే ప్రాంతానికి చెందిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇటుక రాధికను ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని వెంటబడ్డాడు. భర్త అనారోగ్యంతో చనిపోవడంతో తన కొడుకును పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నానని తాను ససేమిరా అన్నప్పటికీ రెండేళ్లపాటు తన చుట్టూ తిరుగుతూ ప్రేమిస్తున్నానని తప్పకుండా పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని రాధిక ఆరోపించింది. ఆమెతో వెంకటేష్ సహజీవనం కొంతకాలం చేసినప్పటికీ, వెంకటేష్ ఏడాది క్రితం నుండి కనిపించకుండా పోయాడని, దీంతో బాధితురాలు ఇటుక రాధిక మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని ఆమె తెలిపింది. వెంకటేష్ ఆచూకీ దొరకబట్టుకుని గంగిపల్లిలోని వారి ఇంటి ఎదుట న్యాయం చేయాలంటూ బైఠాయించింది. అయినప్పటికీ వెంకటేష్ కుటుంబ సభ్యులు స్పందించడం లేదని, తనతో సహజీవనం చేసినప్పుడు వెంకటేష్‌కు రూ.10లక్షలు ఇచ్చానని అవికూడా తిరిగి ఇవ్వలేదని రాధిక ఆవేదన వ్యక్తం చేసింది. కర్ణాటకకు చెందిన తనను తెలుగు రాదన్నా విషయం తెలిసి ఓ పేపర్‌పై తెలుగులో మ్యాటర్ రాసి తనతో సంతకాలు తీయించుకున్నాడని తెలిపింది. తనదో జీవితాంతం కలిసి ఉంటానని చెప్పిన వెంకటేష్ గంగిపల్లికి వచ్చి మరో పెళ్లి చేసుకుని తనను మోసం చేశాడని దీంతో తనకు దిక్కు మొక్కు లేకుండా పోయిందని తనకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకుంది. తాను ఇచ్చిన రూ.10లక్షలకు బదులు రూ.5లక్షలు తిరిగి ఇస్తానని, తన జీవితంలోకి రాకూడదని వెంకటేష్ బెదిరిస్తున్నాడని రాధిక వివరించింది. అయితే తాను వెంకటేష్‌తోనే కలిసి జీవనం సాగిస్తానని లేదంటే తను మృతి చెందడమే మార్గం అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. వెంకటేష్ ఇంటివద్దకు వచ్చి ఆందోళన చేస్తున్న తనపై కొందరు దాడి చేసి గాయపరిచారని రాధిక ఆరోపించింది. అలాగే గంగిపల్లి గ్రామానికి చెందిన గుడిసెల రమేష్ తనను ప్రేమించి పెళ్లి చేసుకుని సుమారు 15ఏళ్లపాడు దాంపత్య జీవితం కొనసాగించామని, తనకు పిల్లలు పుట్టడం లేదని తనకు తెలువకుండానే మరో అమ్మాయిని పెళ్లి చేసుకొని తనను మోసం చేశాడంటూ గంగిపల్లికి చెందిన చంద్రకళ తనకు న్యాయం చేయాలంటూ రమేష్ ఇంటి ఎదుట ఆందోళన చేపట్టింది. ఇద్దరు అన్నదమ్ముల చేతిలో మోసపోయిన ఇద్దరు మహిళలు ఇంటి ఎదుట ఆందోళన చేపట్టడంతో బాధితులకుగ్రామస్తులు మద్దతు పలికారు. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సమాచారం.



## జాతీయ రెజ్లింగ్ పోటీల్లో విజేతగా నిలవాలి

మొదటి పేజీ తరువాయి..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 28 నుంచి పంజాబ్ రాష్ట్రం పటియాలలో నిర్వహించే జాతీయ స్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో విజేతగా నిలవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు చెందిన సాయి తేజ ఫిబ్రవరి 7, 8 తేదీలలో హన్మకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 20 రెజ్లింగ్ ఛాంపియన్ షిప్‌లో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం వహించి, గ్రీకో రోమన్ 82 కేజీల విభాగంలో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వర్ణ పతకాన్ని సాధించడంతోపాటు జాతీయ స్థాయి జూనియర్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో సాయి తేజ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 28 నుంచి పంజాబ్ రాష్ట్రంలోని పటియాలలో జరిగే స్థాయి రెజ్లింగ్ పోటీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు పెద్దపల్లి జిల్లా రెజ్లర్ సాయి తేజ ఎంపిక కావడం సంతోషకరమని తెలిపారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని, సాయి తేజను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని క్రీడాకారులు రెజ్లింగ్ క్రీడలో మరింత రాణించాలని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస్, జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## క్రీడలతో పాటు చదువుల్లో

# రాణించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

మొదటి పేజీ తరువాయి..

ఈ పోటీలలో జిల్లాకు చెందిన ఎం.సాయి సృజన్,ఎ.హర్షిత్‌లు బంగారు మెడల్స్ సాధించారని, సారంగాపూర్ మండలం కెజిబివి స్కూల్‌కు చెందిన డి.నిత్య, డి.రిష్మిత, ఎస్.సుప్రియ,అన్నుమిత్ర రజిత పథకాలు సాధించారని, బుగ్గారం మండలం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఎన్.హరీష్,రాయికల్ మండలంకు చెందిన పి.కృష్ణకాంస్య పథకాలను సాధించారని తెలిపారు.క్రీడల్లో రాణించి ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లలో జిల్లాకు ఖ్యాతిని తీసుకురావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నేర్పించిన కోచ్‌లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు సి.రామాంజనేయులు ,సహాయ కోచ్ ఎం.రమేష్‌లు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన గొప్పనేత కేసీఆర్ అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం నాగరాజు, రొడ్డ పృథ్వీరాజ్, రామంచ గోపాల్‌రెడ్డి, పిట్టల మధు, రుద్రవరం ప్రభాకర్, ఎడ్ల సతీష్, పిండి సందీప్, పురం అనిల్, నెల్లి మురళి, మచ్చ కొండయ్య,, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


## గంభీరావుపేటలో..

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కెసిఆర్ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి కెసిఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** సహకార బ్యాంక్ ద్వారా అందించే ఉపాధి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కోరారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో సహకార సంఘ బ్యాంక్ సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరయిన స్విఫ్ట్ కారును లబ్ధిదారునికి అందచేశారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మెడ రాజశేఖర్‌కు రుణం ద్వారా మంజూరయిన కారును అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ కార్పోరేషన్ల ద్వారా సహకార బ్యాంక్‌లు అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ముద్దం శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ మల్యాల రాజువీర్, సీఈఓ రాజిరెడ్డి, సొసైటి మేనేజర్ సత్యంరావు, సిబ్బంది పురం విష్ణు, మహేందర్, నాగరాజులు పాల్గొన్నారు.



## జిల్లా బిజెపి అధ్యక్షులకు సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రెండవ సారి జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమితులయిన అనంతరం శనివారం గంభీరావుపేట మండల కేంద్రానికి వచ్చిన జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి బిజెపి నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసి భారి మెజార్టీతో బిజెపి అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, రాష్ట్ర ఓబిసి నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, నాయకులు పత్తి స్వామి, రాజుగౌడ్, కృష్ణకాంత్ యాదవ్, పెద్దూరి పర్శరాంగౌడ్, శ్రావణ్‌యాదవ్, సర్వోత్తం, విగ్నేష్‌గౌడ్, గుర్రం నాగరాజుగౌడ్, అన్వర్, మంద్ల లక్ష్మణ్, గణేష్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికయిన అజ్మతుల్లా హుస్సేనిని శనివారం గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏకగ్రీవ తీర్మానంతో వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా నియమితులు కావడంతో వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర గీతా పారిశ్రామిక సంఘ అధ్యక్షులు కామారెడ్డి హన్మాండ్లగౌడ్, నాయకులు యెల్లె బాలకృష్ణలు పాల్గొన్నారు.

# చౌడలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం అంకుశపూర్ గ్రామంలో జరుగుతున్న చౌడలమ్మ జాతర మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి మంజూల లింగారెడ్డి, మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చౌడలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ నేతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కింద రోడ్డు పనులు ప్రారంభం



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 5లక్షల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు పనులను ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ రావు, సిరిసిల్ల శాసన సభ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. సంక్షేమంలో భాగంగా ఇప్పటికే ఇచ్చిన రెండు హామీలను అమలు చేసిందని, రానున్న రోజుల్లో మిగిలిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చక్రధర్ రెడ్డి, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి భూపాల్ రెడ్డి, కొండాపూర్ శ్రీనివాస్ రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, బండారి బాల్ రెడ్డి, దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, దేవయ్య, బాలయ్య తదితరులున్నారు.

# ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శన

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి మండల కేంద్రంలో శనివారం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సంయుక్త అధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగహన, కళాజాత ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఎయిడ్స్ వ్యాధిపై అవగహన నాటాకాల ద్వార ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి వేదిక గడ్డం రమేష్ కళాబృందం వారు అవగహన కల్పించాఉ.

# పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు..



కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జనాభా ఎంత ఉందనే దానిపై బిసి కుల గణన చేపట్టుటకు నిర్ణయించి ఆ బిల్లును బిసి నాయకుడైన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా అసెంబ్లీలో ప్రవేశపెట్టడం శుభపరిణామని టిపిసిసి ఓబిసి కో ఆర్డినేటర్ తౌటం రవీందర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో వెనుకబడిన తరగతుల వారికి తీవ్ర అన్యాయం జరిగిందని, బిసి కులంలో జన్మించడమే ఒక శాపంగా భావిస్తున్న తరుణంలో విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లలో జరిగిన నష్టాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల జనాభా దామాషా చెందవలసిన రిజర్వేషన్లను అమలు చేయడం కోసం బిసి కుల గణన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. బిసి గణన బిల్లుపై నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి, బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ తరపున టిపిసిసి ఓబిసి కో ఆర్డినేటర్ రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లుతో తెలంగాణ రాష్ట్రంలోని యావత్ బిసి సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరిన పద్మశాలి కులస్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన పద్మశాలి కులస్థులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని సింగపూర్ గ్రామంలో ప్రణవ్ నివాసంలో మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన పద్మశాలి కులస్థులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో చేరారు. వారికి ప్రణవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి పోరండ్ల రమేష్, పోరండ్ల అశోక్, చిందం గౌరీ శంకర్, రామచంద్రం, మురళి, పురుషోత్తం, జయశంకర్, సాంబయ్య, రాజేశం, కనకయ్య, ప్రభాకర్, రాకేష్,



సాంబయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్యపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కచ్చు పరశురాములు, తాజా, మాజీ సర్పంచ్ తంపుల సుమన్, బిఆర్ఎస్ నాయకులు చెట్టిపల్లి నరేష్ పటేల్, కోరే తిరుపతి, సూర మల్లయ్య, గుంట బాలయ్య, శ్రీను, చెట్టిపల్లి తిరుపతి, సాయి కుమార్, నాగరాజు, భూమయ్య, రవిజంగం, చందు, బండి రాజు, రొండి నవీన్, ఏనుగుల శ్రీకాంత్, కోరే ప్రశాంత్, బండారి బీరయ్య, కొల్లూరి పర్షయ్య, మాసం రాజేశం, గ్రామ ప్రజలు, కేసీఆర్ అభిమానులు, రైతులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి పనులకు రూ.85 లక్షల నిధులు మంజూరు

నిధుల మంజూరుపై నియోజకవర్గ ప్రజల హర్షం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లోని పలు ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ప్రజల విన్నపం మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రూ.85 లక్షలు మంజూరు చేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి వెల్లడించారు. జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ ఆలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు జగిత్యాల కోదండ రామాలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు, కిచెన్ స్టోర్ రూం నిర్మాణం కోసం రూ.10 లక్షలు, జగిత్యాల పట్టణంలోని ఎడ్ల అంగడి సమీపంలోని రామాలయం ప్రహారీ నిర్మాణానికి రూ.10 లక్షలు, లక్ష్మిపూర్‌లోని రామాలయం ప్రహారీ నిర్మాణం కోసం రూ.5 లక్షలు, కన్నపూర్ ఎల్లమ్మ దేవాలయం ప్రహారీ నిర్మాణానికి రూ.5 లక్షలు, పోరండ్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ప్రహారీ కోసం రూ.5 లక్షలు, లింగంపేట్‌లోని శివాలయం ప్రహారీ నిర్మాణానికి రూ.5 లక్షలు, జగిత్యాల పట్టణంలోని గాయత్రి టెంపుల్ ప్రహారీ కోసం రూ.5 లక్షలు, దగ్గులమ్మ ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు, ఉప్పరిపేట్‌లోని హనుమాన్ ఆలయం ప్రహారీకి రూ.5 లక్షలు, తాటిపల్లి లోని సురభి గోశాల ప్రహారీ నిర్మాణం కోసం రూ.10 లక్షలు, బీర్‌పూర్ మండల కొల్వాయిలోని ఎల్లమ్మ ఆలయ ప్రహారీకి రూ.5 లక్షలు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రూ.85 లక్షలు మంజూరు చేయడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# జగిత్యాలలో ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉద్యమ నాయకులకు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, ఉపాధ్యాక్షులు వొల్లెం మల్లేశం, దుమాల రాజకుమార్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్‌రావు, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పిటిసి సంగెం మహేష్, కౌన్సిలర్స్ బొడ్ల రాజు, చుక్క నవీన్, యూత్ అధ్యక్షులు, కార్యదర్శి, కత్తురోజు గిరి, శరత్‌రావు, నాయకులు చేని నగేష్, బాలే శంకర్, వొద్ది రామ్మోహన్, బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, జుంబర్తి శంకర్, శ్రీరామ్ బిక్షపతి, పడిగెల గంగారెడ్డి, ఎల్ల రాజన్న, శేఖర్, రవిశంకర్, మైనార్టీ నాయకులు గౌస్, ఆస్గర్ ఖాన్, అసిఫ్ ఖాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండపల్లి గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ కూడలీలో శనివారం ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేసిన ఎంపిటిసి బషీర్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఫ్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన తాజా మాజా సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి దుర్వినియోగం చేసిన నిధులు. తోడేటి మల్లేశం నుండి దేవి ప్రభాకర్ ఇంటి వరకు 2,80,000 డ్రా చేసినావు స్కూల్ బిల్డింగ్ డీస్ మెటల్ చేసినందుకు రూపాయలు 3,57,398 నీవు అడ్వాన్సుగా తీసుకున్న 5 లక్షల రూపాయలు గ్రామ పంచాయతీలోని బాత్‌రూమ్ రిపేర్ కొరకు 2,59,279 రూపాయలు, టీగార్డ్సు కొరకు తీసుకున్న రూపాయలు 23 లక్షల పదహారు వేల 216 రూపాయలుని అవినీతికి నిదర్శనం గ్రామ పంచాయతీలో ఆవరణలో ఉన్న బాత్‌రూం ఇకటి చాలదా అని మేము ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో దేవి రవీంధర్, మాజీ ఉపసర్పంచ్ బూరగడ్డ రవి, బూరగడ్డ శ్రీనివాస్, మారం రవీంధర్‌రెడ్డి, మంతెన రాజు, మంతెన లక్ష్మణ్, నస్పూరి మల్లేశం, రమణారెడ్డి, మంతెన నర్సయ్య, గుర్రాల చంద్రయ్య, ఆడేపు మల్లేశం కుసుమరాజు, సింహరాజు, సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో శనివారం మాజీముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. సింహాచలం జగన్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ తీసుకొచ్చిన అధినేత అంటూ బంగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తన జీవితం ఏమైనా పర్వాలేదని దీక్ష పట్టి మన రాష్ట్రం నీళ్ల నిధులు నియామకాలు మనకు ఉంటాయి అని చెప్పిన ఎన్నో బంద్‌లు ఉద్యమాలు పోరాటాలు తెలంగాణ గడ్డమీద జరిగాయి అని తెలుపుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే ముందుంచిన గొప్ప నాయకుడు గత పాలకులు ఎవరు చెయ్యనంతగా ప్రతిరంగంలో అభివృద్ధి కెసిఆర్ చేశారు అని తెలియజేస్తూ 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలు చేస్కోవడం జరిగిందని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, ఏలేటి చంద్రరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, ఉపసర్పంచ్ మైలారం సతీష్, మండల యూత్ కన్వీనర్ రామగిరి మల్లేష్, మండల ఎస్సీ సెల్ నాయకులు పడిదెం వెంకటేష్, బిసి సెల్ అధ్యక్షులు చింతల తిరుపతి, పరందములు గ్రామాల పార్టీ అధ్యక్షులు గాధం బాస్కర్, జగతిగౌడ్, అరికిళ్ల మహేంధర్, గౌరు చిరంజీవి, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు సంబరాలు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎంపీపీ తోట నారాయణ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే అయా గ్రామాల్లో నాయకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం తీసుకు వచ్చిన మహా నాయకుడు కెసీఆర్ అని అన్నారు. గత పది ఏళ్ళల్లో కేసీఅర్ అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారన్నారు. ఈ కార్యమ్రంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు



జూలపల్లి, ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో శనివారం రోజున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బిఆర్ఎస్ కార్యకర్తలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొగురం రమేష్, అబ్బాపూర్ సర్పంచ్ ఈర్ల మల్లేశం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు తమ్ముడవేన మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, తోగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, నాడెం మల్లారెడ్డి, లోక రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి ఘన సన్మానం



జూలపల్లి, ప్రభాతవార్త : పారిశుధ్ధ్య సిబ్బందికి సన్మానం, ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుధ్ధ్య సిబ్బందిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారునిగా కేసీఆర్ జన్మదినం సందర్భంగా సన్మానించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ గజ్జి కృష్ణ




కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త : పెద్దపల్లి జిల్లా ఏసీపీ గజ్జి కృష్ణ కాల్వశ్రీరాంపూర్ మండల పోలీస్ స్టేషన్‌ను శనివారం రోజున సందర్శించారు. పెద్దపల్లి ఏసీపీగా బాద్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించానని ఏసీపీ గజ్జి కృష్ణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ మండలానికి రావడం సంతోషంగా ఉందని గతంలో 1005, 2006 వ సంవత్సరంలో ఎస్సైగా పనిచేశనని కాల్వశ్రీరాంపూర్ మండలం అంటే తనకు ఎంతో అభిమానం అని ఇక్కడ ప్రజలు ఎంతో అభిమానించారని ప్రతి గ్రామంలో నాకంటూ ఒక మంచి స్ధానం ఉన్నదని మండల ప్రజల ఆదరణ పొందానని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మీర్జంపేటలో జరిగే సమ్మక్క సారక్క జాతర పనులను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని మీర్జంపేట గ్రామకమిటీకి జాతర కమిటీకి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## లాలపల్లెలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఎలిగేడు, ప్రభాతవార్త : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు 70వ జన్మదిన వేడుకల్ని ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, బాసంపల్లి రాజేశం, దిల్లేశ్వర్‌రెడ్డితో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నపేటలో వరిలో విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో శనివారం సిరిసిల్ల వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ అనుభవ కృషి కార్యక్రమంలో భాగంగా పలువురి పంట పొలాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరిలో తడి, పొడి విత్తన శుద్ధి పై అవగాహన కల్పించారు. వరి పంటలో తొలి దశలో ఆశించే తెగుళ్ళ భారీ నుండి పంటను కాపాడుకోవడానికి విత్తన శుద్ధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాఘవేంద్ర, రాజావర్ధన్, ఎస్‌వి రాజవర్ధన్, వేణుమాధవ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమగ్ర అభివృద్ధికి పోరాడాలి

-కోనరావుపేటలో సేవలాల్ మహారాజ్ ఉత్సవాలు

-జిల్లా అధ్యక్షులు నరేష్‌నాయక్



కోనరావుపేట, ప్రభాతవార్త: గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పోరాటం కోసం సిద్ధంగా ఉండాలని లంబాడీల ఐక్య వేదక జిల్లా అధ్యక్షుడు నరేష్‌నాయక్ అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదక మైదానంలో గిరిజనుల ఆరాధ్యుడైనా సేవలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మొదట గిరిజనులు గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన భవనం ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలం ఏర్పాటుతో పాటు నిధులు కేటాయించాలన్నారు. సేవలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వం ఆప్షన్ సెలవు కాకుండా సెలువు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో టాను నాయక్ విగ్రహాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. గిరిజన హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేసేందుకు మనమందరం సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్‌జాదవ్, రాష్ట్ర సమన్వయకర్త రమేష్‌నాయక్, సిద్ జాదవ్, ప్రజా ప్రతినిధులు, గిరిజన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలు



మల్యాల, ప్రభాత వార్త: భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను శనివారం మల్యాల లో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ధానిక బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా కేక్ ను కత్తిరించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, మధుసూదన్ రావు, మాజీ సర్పంచులు సుదర్శన్, బద్ధం తిరుపతి రెడ్డిలు, నాయకులు సామల దేవరాజం, గుర్రం మల్లేశం, ఎడపల్లి అశోక్, గడ్డం మల్లారెడ్డి, పొన్న మల్లేశం, పందిరి శేఖర్, సుభాన్, అజార్, సల్మాన్, ఆసం శివ, భూపతి రెడ్డి, నాగుల జగదీశ్వర్, గుడిసె రవి పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు



వేములవాడ రూరల్, ప్రభాత వార్త: బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం నుకాలమర్రి గ్రామంలో తెలంగాణ మాజీ సిఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డం హన్మండ్లు, మాజీ సర్పంచ్ పెండ్యాల తిరుపతి మాట్లాడుతూ.... కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చేసి రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పండుగు తిరుపతి, చంద్రయ్య, ఏఎమ్‌సి డైరెక్టర్స్ పెండ్యాల శంకర్, పాసుల అంజి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుంటి అంజి, నరేందర్ రెడ్డి, ఏష పర్షరం, తీగల శ్రీనివాస్, నాయకులు దొంతుల అంజనీకుమార్, చెరకు రవీందర్, రోమాల ప్రవీణ్, పిట్టల వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, ఎడపల్లి మహేష్, ప్రవీణ్, ఎడపల్లి విష్ణు, నరేష్, రాజు, సాయి, కృష్ణ, శేఖర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె దావఖాన భవన నిర్మాణానికి మోక్షం ఎప్పుడో..?



కొడిమ్యాల, ప్రభాతవార్త : కొడిమ్యాల మండలంలో గత ప్రభుత్వంలో పల్లె దావఖానాల నూతన భవనాలు నిర్మాణంకు మండలంలోని కొడిమ్యాల నాచుపల్లి, తిరుమ లాపూర్, గ్రామాలతో పాటు, చెప్యాల గ్రామానికి 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. గ్రామానికి 20 లక్షలు మంజూరు అయినప్పటికీ గ్రామంలో ఇప్పటివరకు పల్లె దవాఖాన నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా ఉందని గ్రామస్తులు ప్రాంత వాసులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. 9 నెలల క్రితం అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకుస్థాఫన చేశారు. కానీ గ్రామానికి నిదులుమంజూరు అయినప్పటికీ పల్లె దావఖాన భవనం ఏర్పాటు చేయడంలో అధికారులు, కాంట్రాక్టర్ దారులు జాప్యం చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. మిగితా గ్రామాల్లో నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవాలు కూడా చేసుకోవడం జరిగింది. ఇప్పటికైనా స్థలం గుర్తించి నిర్మాణం చేపట్టాలని ప్రాంత వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం ప్రత్యేక చొరవ తీసుకోని పల్లె దవాఖాన ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. అట్లాగే మండల అధికారులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించి స్థలం గుర్తించి నూతనపల్లె దవఖాన భవనం నిర్మించుటకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, మహిళలు, గర్భిణీలు, వృద్దులు, గ్రామ ప్రజలు, తదితరులు కోరుచున్నారు.

# చరిత్రాత్మకం కులగణన తీర్మానం



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రజల వాస్తవ పరిస్థితులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక,ఆర్థిక కులగణన నిమిత్తం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తీర్మానం ఆమోదం అనంతరం సిఎం రేవంత్‌రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఇది రాష్ట్రంలోని బిసి వర్గాలకు వరంగా మారుతుందని చెప్పారు.కులగణన తీర్మానంతో రాష్ట్రంలో బిసిల సంక్షేమానికి ముందడుగు పడినట్లయిందని తెలిపారు. కులగణన లెక్కలు రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంచాలని కోరారు.ఈ విషయమై తీర్మానం ఆమోదం పొందిన రోజు చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తుందని అన్నారు.కావున శనివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా,మండల కేంద్రాల్లో బిసి కులగణన సాధన విజయోత్సవాలను నిర్వహిస్తామన్నారు.ఇట్టి విషయంలో భాగంగా 17-02-2024 శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బిసి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్‌రెడ్డికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఫోటోలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసిసంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్‌స్మార్ట్,బిసి సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి,బిసి నాయకులు చిలుక రాజలింగం, గుడిమల్ల శేఖర్,పోరండ్ల శివకుమార్,పొలాస శ్రీకాంత్,మంచాల సురేందర్,సాజిద్ అహ్మద్, తిరుపురం శ్రవణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బిసి కులాల సమగ్ర కుల గణన హర్షనీయం



గొల్లపల్లి,ప్రభాతవార్త :

బిసి కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని,ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా మెరుగుపడాలని బిసి కుల గణనపై ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం జరిగిందని,అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందాలని ఉద్దేశంతో బిసి కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.సబ్బండ బిసిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న స్వరాజ్య ప్రభుత్వాలు బిసికుల గణన చేయకుండా జాప్యం చేసి బిసిలు రాజ్యాధికారంలోకి రాకుండా అన్ని సంవత్సరాలు అడ్డుకున్నారని,ఆఖరికి బిసిల పోరాటాలు ఉద్యమయ్యే అవకాశం ఉందని పాలకులు గ్రహించి బిసికులగణనపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదించారన్నారు.ఈ కార్యక్రమంలో బంగుడపు తిరుపతి,కాళ్ల రాజయ్య,కందూకూరి తిరుపతి,గంగయ్య,హనుమండ్లు,సిరికొండ తిరుపతి,తాడూరి సంజయ్,మహమ్మద్ ముహసీన్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేందర్,ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ గండె మాదవరావు,సింగిల్ విండో డైరెక్టర్ కచ్చు కొమురయ్య,కాంపెల్లి హనుమండ్లు,కనుకుంట్ల లింగారెడ్డి, నేరెళ్ల గంగారెడ్డి,అలిశెట్టి రవీందర్,ఒరగంటి అశోక్‌రావు,మారంపల్లి బాబు,ముస్కు లింగారెడ్డి,భలభక్తుల కిషన్,నల్లశ్యామ్,బోయపోతు గంగాధర్,బోజనపు శ్రీనివాస్,అవారి చంద్రు,సామాల వీరస్వామి,డ్యాగల చందు,రత్నం,శ్రీనివాస్,శోభన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



## కొడిమ్యాలలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్‌పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బారాసా పార్టీ కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి,స్వీట్స్‌ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండ పరిషత్ ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు మేనేని రాజనర్సింగరావు,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి,ఎంపిటిసిలు బసనవేణి మహేష్,సామల లక్ష్మణ్,కో ఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్,బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,మొగిలిపాలెం రమేష్,కొత్తూరి స్వామి,పర్లపల్లి ఆనందం,నేరెళ్ల మహేష్,గుండు రాజ్‌కుమార్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సయ్యద్ హుస్సేన్ నియామకం



కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల తురక కాశీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్‌ను తెలంగాణ సంచార ముస్లిం తెగల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ సైదా ఖాన్ నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ సంచార ముస్లిం తెగల జాతి కొరకు కృషి చేస్తానని సందర్భంగా తెలియజేశారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



వెల్గటూర్,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ వ్యవస్థాపకుడు,తెలంగాణ తొలి,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం వెల్గటూర్,ఎండపల్లి మండలాల్లో బారాస నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం,తెలంగాణ అభివృద్ధి పరిరక్షణ కోసం పోరాడేలా కెసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.జై తెలంగాణ లాంగ్ లివ్ బాపు కెసిఆర్ అంటూ నినాదాలతో బిఆర్ఎస్ శ్రేణులు హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్,ఎండపల్లి మండలాల అధ్యక్షులు చల్లూరి రాంచందర్,సింహాచలం జగన్,ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,వైస్‌చైర్మన్ పొడేటి రవి,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,సర్పంచ్ బోడకుంటి రమేష్,గుండ జగదీష్,పట్టణ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి,కనపర్తి సుధాకర్‌రావు,సంతోజ్ తిరుమల చారి,బందెల నర్సయ్య,పల్లెర్ల సతీష్,ఎర్రోళ్ల మహేష్,కొప్పుల సురేష్,కోటయ్య,అల్లం శంకరయ్య,పోచయ్య,బద్రి సత్యం,నాయకులు,బిఆర్ఎస్ శ్రేణులు తదితరులున్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ప్రత్యేక అధికారి ఆనంద్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ప్రత్యేక అధికారి ఆనంద్‌కుమార్ అన్నారు.శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో దళితబంధు లబ్ధిదారుల వ్యాపార సంస్థలను తనిఖీ చేసినారు.దళిత బంధుపథకం క్రింద మంజూరైన మొబైల్ టిఫిన్ సెంటర్,చెప్పుల దుకాణం,లేడీస్ ఎంపోరియంల వ్యాపారం చేస్తున్న లబ్ధిదారుల యూనిట్లను ఆయన పరిశీలించి వారితో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వారి కోసం దళితబంధు పథకం ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని కోరారు.వారివ్యాపారం,ఇప్పటి వరకు సంపాదించిన మొత్తం,భవిష్యత్ వ్యాపార వృద్ధి తదితర అంశాలపై ఆయన లబ్ధిదారులతో చర్చించారు.అనంతరం జిల్లా కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## నేత్రదాత మేడిచెలిమల రాజమల్లు సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత మేడిచెలిమల రాజమల్లు సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి పోచమ్మ, తమ్ముడు చంద్రయ్య, లలిత కు జ్ఞాపికను అందజేసి వచ్చిన బంధుమిత్రులకు అవయవ, దేహనేత్ర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాతం వెంకటేశ్వర్లు, క్యాతం మల్లేశం, మేరుగు సారంగం, తుమ్మ మధుకర్, కె. వెంకటేశ్వర్లు పాల్గొని అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కనగర్తి క్రీడాకారులు

ఓదెల, ప్రభాత వార్త:



శనివారం జరిగిన నల్గొండ జిల్లా మల్లారెడ్డి గూడెంలో జరుగుతున్న రాష్ట్ర క్రీడల్లో ఓదెల మండలం దాసరి పద్మ హన్మయ్య జడ్‌పిహెచ్‌ఎస్ కనగర్తి విద్యార్థులు పెండెం అభినయ శ్రీ, దొడ్డి వైష్ణవి లు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈనెల 12న పెద్దపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కనగర్తి క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా టీమ్ లో చోటు లభించడంతో రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ క్రీడలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు మంచి నైపుణ్య శిక్షణ ఇస్తున్న పీఈటి శ్రీ విష్ణును ఎంఈవో రాజయ్య, పాఠశాల హెచ్‌ఎం రమేష్ లు అభినందించారు. కనగర్తి గ్రామం నుండి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం గ్రామానికి కాకుండా మండలానికి ఎంతో గర్వంగా ఉందని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్ఐ ని సన్మానించిన హిందూ వాహిని సభ్యులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ జి. అశోక్ రెడ్డిని హిందూ వాహిని సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతల్ల కుమార్, మెరుగు రంగన్న, రామినేని రాజేంద్ర ప్రసాద్, వంగరి చందు, దాత రాకేష్, రామినేని శివ, రాచర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తుల పనులను కాంగ్రెస్ ముఖ్య నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మరమ్మత్తు పనులను త్వరతిగతిన పూర్తి చేసి పట్టణ, గ్రామీణ ప్రజలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించగా మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేస్తామని సంబంధితాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, ముఖీం, షేక్ మహ్మద్, ఆడెపు రమణ, గాజ రాజరెడ్డి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివ రామకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థులు చక్కగా చదివి తమ భవిష్యత్తును పునాది వేసుకోవాలని అన్నారు. కాగా కళాశాల ఆవరణలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్చరికల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినేని శ్రీనివాస్, లైబ్రరీ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొన్నం లక్ష్మీనారాయణ, అధ్యాపకులు సంధ్య, మహమ్మద్ నవాబ్, శ్రీనివాస్, పురాణం శ్రీధర్, రచన, నరేష్, శ్రీకాంత్, పూర్ణిమ శ్రీనివాస్ తో పాటు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎస్సైకి ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ నూతన ఎస్సై గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పబ్బ కిరణ్‌కుమార్‌గౌడ్‌ను పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శనివారం మండల యూత్ కాంగ్రెస్ శ్రేణులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు పోతు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ప్రణయ్‌గౌడ్, యువ నాయకులు నాగార్జున్‌రెడ్డి, మైస రఘు, రాజుగౌడ్, వంశీ, శ్రీను, శేఖర్, శ్రీకాంత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సబ్ డివిజన్ ఆఫీసర్‌ను సన్మానించిన టిపిసిసి నాయకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన ఉమా మహేశ్వర్‌రావును ఆయన కార్యాలయంలో టిపిసిసి నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ శ్రేణులు కంబ సురేష్, మారుపాక రాజేశ్వర్, చెన్నూరి శివకుమార్, పుప్పాల శంకర్, కొమొరెడ్డి మధుకర్‌రెడ్డి, బత్తుల శివ, ఏశాల రాజశేఖర్‌రెడ్డి, మధునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా సభ్యత్వ నమోదు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జగిత్యాల జిల్లా నాయకులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మెట్‌పల్లిలోని ఉపన్యాసకులను కలిసి టిజిఓ సంఘంలో శనివారం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిజిఓ ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్, ఉపాధ్యక్షుడు డా.బద్దం రాజేందర్‌రెడ్డి, విజయేందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.అమరేందర్, తిరుపతి, కళాశాల ప్రిన్సిపాల్ రావులపల్లి వెంకటేశ్వర్‌రావు, జిల్లా జూనియర్ లెక్చరర్ల సంఘం ఉపాధ్యక్షుడు కొక్కుల గంగాధర్, సిహెచ్.శ్రీనివాస్, కొక్కుల గంగాధర్, బొడ్డు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

గ్రామాలాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిదులు రూ.4లక్షల మంజూరు అయినా సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకాంత్‌రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. బర్దిపూర్ గ్రామాభివృద్ధికి సహాయపడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులకు బర్దిపూర్ కాంగ్రెస్ శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కాస సంజీవ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అఖిల్, కాంగ్రెస్ నాయకులు తిపిరి ఆశోక్, బోలెనాథ్ ట్రస్ట్ అధ్యక్షుడు సొంతి మోహన్, తిరుమని నరేష్, రమణ, అరవింద్, అరుణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓదెల మండల కేంద్రంలోని జగదాంబ సెంటర్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో సినిమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తొలి రాష్ట్ర సిఎం గా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి వాటిని అందించిన ఘనత మాజీ సిఎం కేసీఆర్ అని, వారు ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సతీష్, నరేష్, వెంకట స్వామి, మొగిళి, కుమార్, రవి, కుమార్, రమేష్, రామస్వామి, శ్యామ్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ పోరాట యోధుడు మాజీ సిఎం కేసీఆర్ ఉద్యమ ఫలితమే నేడు తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం తెలంగాణ ఉద్యమానికి ఊపిరిని, బంగారు తెలంగాణ స్ఫూర్తి ప్రదాత మాజీ సిఎం కేసీఆర్ అని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆరోగ్యంగా, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు ఓదెల గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, చింతం మొగిళి, చింతం వెంకట స్వామి, రాచర్ల కుమార్, గడ్డం శ్యాం, మద్దూరి కుమారస్వామి, గడ్డం అజయ్, వినయ్, సతీష్, సాగర్, మధు, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభలో సమగ్ర కుల జనగణన తీర్మానానికి ఆమోదం చారిత్రాత్మక ఘట్టం

ఓదెల, ప్రభాత వార్త:



శాసన సభలో సమగ్ర కుల జనగణన తీర్మానానికి ఆమోదం చారిత్రాత్మక ఘట్టం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. ఓదెల మండలం కొలనూర్ గేట్ దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుక బడిన తరగతులను సమన్యాయం, సామాజిక న్యాయం దక్కడానికి ఈ కుల జనగణన తిరుగులేని అస్త్రం అవుతుందని అన్నారు. అసెంబ్లీలో 1986 లో బిసి కుల గణన చేపట్టడం జరిగిందని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి బిసి కులగణన చేయలేదని అన్నారు. శాసన సభలో సమగ్ర కుల జన గణన తీర్మానానికి ఆమోదం చారిత్రాత్మక ఘట్టం అని కొనియాడారు. రాష్ట్రంలో బిసి జనాభా లెక్క తేల్చాలన్న ప్రజా ప్రభుత్వం నిర్ణయం అని అన్నారు. బడుగు, బలహీనవర్గాల బాగోగుల కోసం కృషి చేసి అసెంబ్లీలో ఆమోదం అయ్యేలా ముందు ఉండి నడిపించిన రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డికి, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రమణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసారపు ఐలయ్య, కాసారపు శ్రీనివాస్, గుండేటి కృష్ణస్వామి, గాజుల శివ శంకర్, మారవేణి రామస్వామి, గాజుల కృష్ణ, అంబుల మల్లయ్య, కోమల్ల మధుసూదన్, వెలుపుల కృష్ణస్వామి, తుమ్మల బాపు, గుండేటి శ్రీకాంత్, వేల్పుల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసీ కులగణనతో సామాజిక న్యాయం

– బిసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

బిసీ కులగణనతో బిసీలకు సామాజిక న్యాయం జరగుతుందని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. శనివారం సిరిసిల్ల బిసీ భవన్‌లో బిసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బిసీ కులగణన చేపట్టాలని రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం పట్ల హర్షం ప్రకటించారు. బిసీ కులగణన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. బిసీ కులగణనతో సామాజిక న్యాయంతో పాటు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో బిసీలకు జనాభా ప్రతిపాదికన వాటా దక్కుతుందని హన్మాండ్లు అన్నారు. బిసీలకు ఇక రాబోయేవి మంచి రోజులని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలకు 42 శాతం ప్రాతినిధ్యం దక్కబోతుందని పేర్కొన్నారు. బిసీ కులగణన దేశ వ్యాప్తంగా చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని అందులో బాగంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆచరణలోకి తీసుకురావడం ఆ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందనే నమ్మకం దీని



ద్వారా ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖలకు బిసీ సంక్షేమ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు తడక కమలాకర్, కందుకూరి రామగౌడ్, దేశపాండే అంజనేయులు, కంచర్ల రవిగౌడ్, బట్టు ప్రవీన్, శ్రీనివాస్, శ్రీగాద గణేష్, ఎలుక రాజు, మామిండ్ల భూపతి, గజ్జెల రాజు, ఇల్లంతకుంట తిరుపతి, చొక్కి కాయిలాస్ శర్మ, గంగరాజు, శ్రీనివాస్, శ్యాం, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఆద్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడులకు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి నాయకులు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాప్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలబిషేకం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



బిసీ కుల గణనకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్బంగా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామంలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గార్ల చిత్రపటాలకు బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు మాచర్ల ఈఅంజయ్యగౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ బిసీ సెల్ అద్యక్షులు బొంగాని రాజు గౌడ్ ఆద్వర్యంలో పాలబిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాద్యక్షులు తేలుకుంట రాము,నాయకులు తాళ్ళపల్లి రమేష్ గౌడ్,వరాల అనిల్‌కుమార్,కరుణాకర్,రావులకారి శ్రీధర్,గంగునరేష్,బోయిని కృష్ణ బాబు,అలువాల సంపత్,అలువాల అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## పిజిటి టీచర్‌కు సన్మానం

రామడుగు ప్రభాతవార్త :



ఇటీవల విడుదలైన తెలంగాణ గురుకుల సొసైటిలో కొలువు సాధించిన గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన ఎడవెల్లి కిషన్ రెడ్డి కూతురు ఎడవెల్లి అంజలిని గోపాల్‌రావుపేట మాజీ సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న సన్మానించారు. అంజలికి గురుకుల జూనియర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ వచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అంజలిని అభినందిస్తూ ఈమే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటూ సివిల్స్ సాధించాలని అకాక్షించారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేసి తిప్పాపూర్ పాఠశాలకు బదిలీపై వెళ్లిన బోయినపల్లి తిరుపతిని శనివారం పాఠశాలలో ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు తిరుపతి ప్రధానోపాధ్యాయునిగా పని చేసి పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అలాగే గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వేణు గోపాల్ చీర్లవంచ పాఠశాలకు బదిలీ కాగా, ఆయనను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాధానోపాధ్యాయులు తిరుపతి పదవ తరగతి విద్యార్థులకు గోరు ముద్ద కార్యక్రమానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, విద్యా కమిటీ చైర్మన్ పిట్టల బాబు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, గొట్టె ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువకులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలి

– కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం రాళ్ళపేట గ్రామంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న మండేపల్లి ఎంసిసి జట్టుకు కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనే గ్రామీణ యువకులకు తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం శనివారం జరిగిన పోటీల్లో ఎఆర్ పోలీస్ జట్టుకు చెందిన కార్తీక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరేష్, పరుశ రాం, క్రీడాకారులు తదితరులున్నారు.

## బోరు మోటార్‌లు ప్రారంభం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో యాదవ సంఘం వద్ద, ఓబులాపూర్ గ్రామ సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద జడ్పి నిధులతో వేసిన బోరు మోటార్‌లను కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి సమస్య ఉండొద్దనే లక్ష్యంతో బోరులు వేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోని, లింగాల భూపతి, వైద్య శివ ప్రసాద్, చక్రధర్ రెడ్డి, మునిగెల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, కొత్త రవీందర్, చుక్క శేఖర్, గుగ్గిళ్ల భారత్, ఎగుర్ల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన డిసిఎం వ్యాన్

– యువకుడు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

డిసిఎం వ్యాన్ బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువుల కథనం ప్రకారం మండలంలోని కనుకుల గ్రామానికి చెందిన బొంగోని అజయ్ అనే యువకుడు పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో ఐటిఐ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మధ్యాహ్నం అజయ్ బైక్‌పై కనుకుల నుంచి సుల్తానాబాద్‌కు వస్తుండగా, సుద్దాల పెట్రోల్ బంక్ వద్ద సుల్తానాబాద్ నుంచి కనుకులకు అతి వేగంతో వెళ్తున్న డిసిఎం వ్యాన్ యువకుడి బైక్‌ను ఢీకొట్టగా, యువకుడు అక్కడికక్కడే బైక్ పై నుంచి ఎగిరి కింద పడి మృతి చెందాడు. యువకుని తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినీత తెలిపారు.

## కాశ్మీర్‌లోయలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః



కాశ్మీర్‌లోయలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ పాలకవర్గం జమ్ముకాశ్మీర్ వెళ్లగా అక్కడ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి ఆద్వర్యంలో కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...



తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్బంగా బిఆర్ ఎస్ పార్టీ మండల అద్యక్షులు రావుల రమేష్ ,ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డిల ఆద్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అరటీపండ్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు పొన్నం అనిల్ గౌడ్,పాశంఅశోక్ రెడ్డి,పారునంది జలపతి,వేల్పుల మల్లయ్య ,జక్కనిరవిందర్,సుదగోని సదయ్య తదితరులు పాల్గోన్నారు.

# మేడారం జాతరకు స్పెషల్ రైళ్లు.. ఐదు రోజుల పాటు.. రైల్వే బోర్డు ప్రకటన

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలోనే రెండేళ్లకోసారి తెలంగాణ కుంభమేళాగా కొనియాడబడే.. మేడారం శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మ జాతరకు దక్షిణ మధ్య రైల్వే పలు ప్రాంతాల నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ప్రత్యేక రైలు బండ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ప్రకటించారు. ఈనెల 21వ తేది నుండి దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రత్యేక జనసాధారన్ రైళ్లు నడుపుతున్నట్లు అధికారులు ప్రకటించారు. సికిం ద్రాబాద్ నుండి వరంగల్ మధ్య 5రోజుల పాటు నిజామాబాద్ నుండి సికి ంద్రాబాద్ మీదుగా వరంగల్ వరకు 4రోజుల పాటు రైళ్లు నడపన్నుట్లు అధికారులు ప్రకటించారు. అలాగే సిర్‌పూర్ కాగజ్‌నగర్ నుండి వరంగల్‌కు మరో సాధారణ రైలుబండి వరంగల్ వరకు నడపనుంది. సమ్మక్క-సారలమ్మ భక్తులు వరంగల్ బస్‌స్టేషన్ నుండి మేడారంకు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల ద్వారా మేడారం చేరుకునే మార్గాలు ఉన్నాయి. మేడారం జాతరకు మొట్టమొదటి



సారిగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడపడం ఇదే మొదటిసారి. రైల్వే అధికారుల నిర్ణయం పట్ల భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాగునీరు సమస్యలను పరిష్కరించాలని, ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళిన రైతులు



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని శనిగరం, గూనీపర్తి, మాదన్నపేట, గోపాల్ పూర్ గ్రామాలకు చెందిన రైతులు శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ను కలిసి సాగు నీరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించమని కోరారు. డిబియం 22ఏ, 22బి ద్వారా తమ గ్రామాలకు సరిగా సాగు నీరు అందడం లేదని రైతులు తమ ఆవేదనను ప్రణవ్ కు వ్యక్తం చేశారు. వారి సమస్యలను ఎస్ఆర్ఎస్పి అధికారులతో వొడితల ప్రణవ్ ఫోన్ లో మాట్లాడి రైతుల సాగునీరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. రైతుల సమస్యలకు స్పందించిన ఎస్ఆర్ఎస్పి అధికారులు రైతులకు సాగునీరు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు ఎస్ఆర్ఎస్పి అధికారులు సాగు నీరు విడుదల చేస్తూ వారబంధీ పెట్టడం వల్ల చివరి ఆయకట్టు పంటలకు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఆర్ఎస్పి అధికారులు ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

## - సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పోలీసు విభాగంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల అభినందన కార్యక్రమాన్ని శనివారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎల్వి.సూర్యనారాయణ హాజరై అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ విభాగంలోని వివిధ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలలో అర్హత సాధించిన వారికి సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఏరియా ద్వారా అనుభవజ్ఞులైన శిక్షకులచే శారీరక దారుఢ్య శిక్షణ, స్టడీ మెటిరియల్ ఇచ్చిన శిక్షణను అందుకొని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆర్డర్ పత్రాలు అందుకున్న 11 మంది అభ్యర్థులను ఈ సందర్భంగా జిఎం ఎల్వి.సూర్యనారాయణ అభినందించారు. పోలీసు విభాగంలో సాధించిన ఉద్యోగాలను క్రమశిక్షణతో



నిర్వహించి, సింగరేణికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఎఐ ప్రతినిధి రాంరెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైపిఎం వేణుగోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఫిజికల్ ట్రైనర్స్ దేవారెడ్డి, హనిఫ్, సురేష్ తదితరులున్నారు.

# సింగరేణికి నూతన బొగ్గు గనులను కేటాయించండి

## - కోల్ సెక్రటరీ అమృత్ లాల్ మీనాను కోరిన ఐఎన్‌టియుసి నాయకులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌తో శ్రీరాంపూర్ పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ కోల్ సెక్రటరీ అమృత్ లాల్ మీనాను ఐఎన్‌టియుసి నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా సింగరేణిలో నూతన బొగ్గు గనులను నామినేషన్ ద్వారా కేటాయించాలని కోరారు. తద్వారా దాదాపు 40వేల మంది కార్మిక కుటుంబాలను రక్షించిన వారవుతారని తెలిపారు. అంతేగాకుండా ఇప్పుడున్న అనేక గనుల మూసివేత కారణంగా 2031-32 ముగింపు నాటికి ఉత్పత్తి సామర్థ్యం క్రమంగా తగ్గి 35.25 మిలియన్ టన్నులకు తగ్గుతుందని, దీని వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గి దాని ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని తెలిపారు. కలిసిన వారిలో ఐఎన్‌టియుసి నాయకులు ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, కచ్చకాయల సదానందం, బీంరావ్, పేరం రమేష్, గరిగ స్వామి, రాజయ్య, సురేష్ తదితరులున్నారు.

# దొంగతనాల నివారణకు పెట్రోలింగ్, నిఘా వ్యవస్థను పటిష్టపర్చాలి

మొదటి పేజి తారువాయి..

శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబందించిన స్థితిగతులు సంబందిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసులను పూర్తి చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పెంచి దొంగతనాలకు అడ్డుకట్ట వేయలన్నారు. గతంలో నమోదైన కేసులు, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని స్టేషన్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన ముఖ్యమైన కేసుల పూర్తి సమాచారాన్ని అందుబటులో ఉంటుకోవాలన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు చేదన కోసం అన్ని కోణాల్లో ప్లాన్ ఆప్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం విచారణ జరిపి కేసులు చేదించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బస్టాండులలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలను విసిబుల్ పోలీసింగ్ నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటే ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్లపై బారికేడ్స్, కోన్స్‌లను ఏర్పాటు చేయలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ డ్రైవ్



టెస్ట్‌లు, వాహనాల తనిఖీలు విస్రృతంగా నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లా పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల రవాణాపై దృష్టి సారించి నిఘా పెంచాలని, అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలన సందర్శించి మీ కోసం కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాలు, సిసి కెమెరాల ఉపయోగం, మత్తు పదార్థాల వలన కలుగు అనార్థాలు, ట్రాపిక్ నియమాల తదితర వాటిపై అవగాహన కల్పించాలని ఎస్పీ పెర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ డిఎస్పీలు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచారి, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల అర్బన్ ధరూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు జీవన్‌రెడ్డి. విద్యార్థులతో వారి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ చూసి చాలా బాగుంది అని అభినందించారు జీవన్‌రెడ్డి.పాఠశాలలో గదులు సరిపోవడం లేదని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలలో సంఖ్య అధికంగా ఉంది కావున గదుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.



# మాదకద్రవ్యాల వినియోగంపై సాంస్కృతిక కార్యక్రమాలు

**ఎలిగేడ,ప్రభాతవార్త :** శనివారం ఎలిగేడు మండలం ఎలిగేడు గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచే పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు,ఆడపిల్లలని పుట్టనిద్దాం,చదవనిద్దం బేటి బచావో పడావో అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. యువత పెడుతోవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలా మంది యువత మరణాలపాలవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని దు:ఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలను వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్‌ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ రాజనర్సు ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్నగౌడ్,ఇల్లందుల మల్లేష్‌గౌడ్,సాయిల్ల శ్రీనివాస్,జిన్న రామ, సలేంద్ర, రాజన్న, దీకొండ శ్రావణ్,కన్నూరి రేణుక,కట్కూరి శ్రీవల్లి, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# అచీవర్స్ పాఠశాలలో ఆకట్టుకున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో విద్యార్థులు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌లో భాగంగా తమ చిత్రాలను, కళాఖండాలను ప్రదర్శించారు. ఇందులో విద్యర్థులు పనికిరాని వస్తువులచే గృహ అలంకరణ వస్తువులు, ప్లాస్టిక్ సంచులకు బదులుగా చేనేత సంచుల తయారీ, పర్యావరణాన్ని వ్యర్థ పదార్థాల నుంచి ఎలా రక్షించాలో తమ కళా ఖండాల ద్వారా కళ్లకు కట్టినట్టు ప్రదర్శించి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వారి అభిరుచులకు తగ్గట్టుగా ఈ ప్రదర్శన నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాష్ట్ర స్థాయి కథా రచన, చిత్రలేఖనం పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గౌడ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతకుంటలో నిర్వహించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా స్థాయి కథా రచన, చిత్రలేఖణం పోటీలలో పారమిత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్.విశ్వశ్రీ(కథా రచన), ఎం.రిత్విక్ యాదవ్(చిత్రలేఖనం)లో రెండవ స్థానం గెలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రశాంత్ తెలిపారు. ఈనెల 22న హైదరాబాద్ దోమలగూడలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఎస్.విశ్వశ్రీ, ఎం.రిత్విక్‌లు పాల్గొనబోతున్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, వినోద్‌రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత, సమన్వయకర్తలు, జిల్లా కార్యదర్శి భారత్ స్కౌట్స్



అండ్ గైడ్స్ శ్రీ కంకణాల రాంరెడ్డి, స్కౌట్ మాస్టర్ శ్రీను నాయక్, రాజశేఖర్, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయులు అభినందించారు.

# దేశాభివృద్ధిలో గల్ఫ్ కార్మికుల భాగస్వామ్యం ఎనలేనిది

**పదేళ్లలో దేశానికి లక్ష కోట్ల విదేశీ మారకద్రవ్యం**

**రాష్ట్రానికి 10 వేల కోట్లు ఆదాయం సమకూర్చారు**

**గల్ఫ్ కార్మికుల ప్రతినిధిగా సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తా**

**గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఎం దృష్టికి తీసుకెళ్లాను**

**కాంగ్రెస్‌పార్టీలో చేరిన కల్లెడ ఎన్ఆర్‌లు**

**కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశ అభివృద్ధిలో గల్ఫ్ కార్మికుల కృషి ఎనలేనిదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఎన్ఆర్‌లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా,కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి,ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ ఉపాధి పొందుతూ,స్వదేశానికి వచ్చిన ఎన్ఆర్‌ఐలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌పార్టీలో చేరడంపై అభినందిస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని భావిస్తే,నేటికి గల్ఫ్ దేశాలే ఉపాది మార్గంగా మారాయని అన్నారు.తెలంగాణ రాష్ట్ర నుండి 10 లక్షల మంది గల్ఫ్ ఉపాది పొందుతున్నారు.భారతదేశానికి పదేళ్ల కాలంలో లక్ష కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని తెలంగాణ రాష్ట్రానికి అమ్మకం పన్నుల రూపంలో 10 వేల కోట్ల ఆదాయం సమకూర్చుతూ దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్రాలకు తమ వంతు సాయం అందిస్తున్నా అటు కేంద్రప్రభుత్వం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం ఏ విధమైన కార్యక్రమం అమలు చేయలేదన్నారు.ఆకస్మిక మరణం పొందిన గల్ఫ్




కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో గల్ఫ్‌లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు లక్ష ఆర్థిక సాయం అందించామని గుర్తు చేశారు.శాసన మండలి సమావేశంలో గల్ఫ్ కార్మికుల సమస్యలు చర్చకు లేవనెత్తానని గుర్తు చేశారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమంకోసం గల్ఫ్‌వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు.విదేశాల్లో ఆకస్మిక మరణం పొందిన కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు గల్ఫ్ కార్మికులు స్వదేశానికి వచ్చి స్థిరపడేందుకు స్వయం ఉపాది కోసం ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు.ఇల్లు లేని గల్ఫ్ కార్మికులకు ఇల్లు మంజూరు చేయడంతో పాటు గురుకుల పాఠశాలల్లో సౌకర్యం కల్పించడం,ఉచిత వైద్య సదుపాయం,ప్రభుత్వం అమలు చేసే ఏ సంక్షేమ కార్యక్రమంలో నైన గల్ఫ్ కార్మికులకు ప్రాధాన్యత కల్పించేందుకు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు.గల్ఫ్‌కార్మికుల ప్రతినిదిగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసానిచ్చారు.

# సంక్షేమ పథకాలు రిజర్వేషన్ల అమలుకు అంబేద్కర్ రాజ్యాంగమే స్ఫూర్తి

**- కండ్లపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు,రిజర్వేషన్ల అమలుకు అంబేద్కర్ రాజ్యాంగమే స్ఫూర్తి అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక అంబేద్కర్ సంఘ్ నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుతో పాటు ఆలోచన విధానం అమలు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరిడవిల్లుతోంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కారణం రాజ్యాంగం మాత్రమేనన్నారు.సమాజంలో సగానికి పైగా ఉన్న బలహీనవర్గాల జనాభాకు అనుగుణంగా 40 శాతం రిజర్వేషన్లు పెంచే అవకాశం ఉంటుంది.అంబేద్కర్ ఆలోచన విధానం అమలుతోనే విగ్రహాల ఏర్పాటు లక్ష్యం సాకారమవుతుంది అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.



## కరీంనగర్ వార్త

# రిలయన్స్ ఫౌండేషన్ అండర్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ 2023-24కు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ గత సంవత్సరం చదివిన కుమారి రామచం సుమసిత అత్యుత్తమ ర్యాంకుతో ఎన్ఐటి వరంగల్‌లో బి.టెక్ కంప్యూటర్ సైన్స్‌లో అడ్మిషన్ పొందారు. ప్రతి సంవత్సరం రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా ఇవ్వబడే స్కాలర్‌షిప్ ఇండియన్స్ బ్రైటెస్ట్ యూవర్ 2 లక్షల స్కాలర్‌షిప్‌కి ఎంపిక కావడం ప్రశంసనీయం, అభినందనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# డిగ్రీ I, 3(సిబిసిఎస్) సెమిస్టర్స్ ఫలితాలు విడుదల

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం జనవరి 2024లో నిర్వహించిన డిగ్రీ 1, 3(సిబిసిఎస్) సెమిస్టర్స్ రెగ్యులర్, బ్యాక్లాగ్(బిఎ, బికాం, బీఎస్సీ, బిబిఎం, బిఎఎల్) సంబంధించిన పరీక్ష ఫలితాలను శనివారం విడుదల చేశామని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్‌వి.శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ ఫలితాలను యూనివర్సిటీ వెబ్ సైట్‌లో చూసుకోవచ్చునని పేర్కొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పొన్నం అనిల్ కుమార్**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని మార్కెట్‌లో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వీట్‌లను పంచి ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం దేవాదాయ సిబ్బంది నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ శాతవాహన విశ్వవిద్యాలయ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఆరే రవి గౌడ్, నగర అధ్యక్షులు బొంకూరి మోహన్, నారదాసు వసంత్, వడ్లకొండ పర్శురాం, అనంతుల రమేష్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, బట్టు వరప్రసాద్, కిరణ్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,పాల్గొన్న అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవోలు నరసింహమూర్తి,రాజేశ్వర్‌లు.



# సామాజిక బాధ్యతగా విధులు నిర్వర్తించాలి : ఏసిపి శ్రీనివాస్‌జీ

**పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

అన్ని శాఖల ఉద్యోగాలలో పోలీస్ శాఖలో ఉద్యోగం చేయడమంటే వృత్తి నిబద్ధతతను సామాజిక బాధ్యతగా స్వీకరించి, విధులు నిర్వర్తించాలని హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అసిస్టెంట్ కమీసర్ (ఏసిపి) సిహెచ్ శ్రీనివాస్‌జీ అన్నారు. శనివారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి, స్టేషన్‌లో నేరాల నమోదు.. పరిశీలన, పెండింగ్ కేసులపై అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఏసిపి శ్రీనివాస్‌జీ గంటకు పైగా స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి కేసుల పురోగతి, తీసుకోవాల్సిన చర్యలపై ఏసిపి దిశానిర్దేశం చేసారు.

పోలీస్ స్టేషన్‌కు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను మొదట ఏంక్వైరీ చేసి, కేసులను నమోదు చేయాలని, ప్రజల పట్ల సమూచిత భావన కలిగి ఉండాలని ఆయన సూచించారు. జిల్లాపై అధికారుల నుండి ఎప్పటికప్పుడు వస్తున్న అధేశాలను తూచ తప్పకుండా పాటించాలని ఏసిపి శ్రీనివాస్‌జీ సిబ్బందిని ఆధేశించారు. స్టేషన్ పరిధిలో కేసుల నమోదు ఎంత ముఖ్యమో.. కోర్టు (న్యాయస్థాన) విధులు నిర్వర్తించే పోలీస్ అధికారి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలీసు ప్రజలకు జవాబుదారి తనంగా విధులు నిర్వర్తించాలన్నారు. స్టేషన్ పరిధిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆధేశాల మేరకు ఎవరికి ఏ ఏ విధులు అప్పగిస్తున్నారో.. ఆ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఆ రోజు పనిని సాయంత్రానికల్లా.. పున: సమీక్షించుకోవాలని ఏసిపి సూచించారు.

మరో నాలుగు రోజుల్లో జమ్మికుంట



సర్కిల్ పరిధిలో సమ్మక్క-సారలమ్మ జాతరలో తీసుకోవాల్సిన చర్యలు, పోలీసుల బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఏసిపి శ్రీనివాస్‌జీ ఆధేశించారు. ప్రజల మన్నలను పొందినప్పుడే.. పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు వస్తాయని, ప్రజల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యతనివ్వాలని ఏసిపి శ్రీనివాస్‌జీ సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులు భయం వీడి ఇష్టంతో చదివి ఉన్నతంగా ఎదగాలి



**గంగాధర,ప్రభాతవార్త..**

ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలంటే ఇష్టంతో చదువాలని సురభీ,శాంతినికేతన్ ఆధినేత చిప్ప వీరేశం అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లోని పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల విడ్కోలు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు పరిక్షలు అంటే భయపడుతారని భయాన్ని వీడి ప్రణాళిక బద్ధంగా చదువాలని అన్నారు.పరిక్షలపై అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి శ్రద్దతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని చురుతారని అన్నారు.సమయాన్ని వృదా చేయకూడదన్నారు.విద్యార్థులు బాగా చదివి తమ తల్లీతండ్రులకు పేరుతీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వీర నర్సయ్య,ఆద్యాపకబృందం,విద్యార్థుల తల్లీతండ్రులు పాల్గొన్నారు.

## అంత రాష్ట్రస్థాయి కరటే పోటీలలో వివేకానందా విద్యార్థుల ప్రతిభ



**గంగాధర,ప్రభాతవార్త..**

కరీంనగర్ పట్టణంలోని కొత్తపెల్లి ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీలలో గంగాధర మండలం వివేకానందా విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి. లక్ష్మారెడ్డి తెలిపారు. వివిధ విభాలలో పోటీ పడి పతకాలు సాధించారన్నారు.బాలుర కరాటే విభాగంలో ఎన్.అక్షిత బంగారు పతకం,పి. యశ్వంత్, ఎమ్.భగీరథ్, జి.సృజన,టి.ప్రణీత,జె.సిరి డి.అక్షర,కార్తిక్ వెండి పతకాలు తీసుకున్నట్లు తెలిపారు.తొమ్మిది మంది విద్యార్థులు కాంస్య పతకాలు తీసుకున్నట్లు తెలిపారు. కరటేలో మంచి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి,ప్రధానోపాధ్యాయులు నర్సింగారావు,ఉషారాణి అద్యాపకులు అభినందించారు.

## కులగణనకు ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర శాసనసభలో సమగ్ర కులగణనకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి శనివారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, రాజిరెడ్డి, జైపాల్ రెడ్డి, సలీం, పైడి కుమార్, సంపత్, చొక్కా రావు, మోహన్ రెడ్డితో పాటు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి జనగణన బిసి కుటుంబాల్లో వెలుగులు నింపుతుంది.. మండల కాంగ్రెస్ నాయకులు రమేష్



**కమలాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే బిసి జనగణన బిసి కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెనకబడిన కులాల అభివృద్ధి లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వెనుకబడిన వర్గాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు కొండా రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని ఐలయ్య, హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పొడేటి బిక్షపతి, హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విష్ణుదాస్ వంశీధర్ రావు, ఆంకార్ అశోక్, రమేష్, అక్కినపల్లి బిక్షపతి, పోతిరెడ్డి ఓదెలు, కిన్నెర కృష్ణమూర్తి, దేశిని వీరయ్య, మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఆడేపు విజయ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ రావు, మాజీ జడ్‌పిటిసి నవీన్‌కుమార్, టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ రావు, మాజీ జడ్‌పిటిసి నవీన్‌కుమార్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీల పరిశీలన

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని నర్సింహునిపేట, కీచు లాటపల్లి, రాజారాంపల్లి గ్రామాలలోని నర్సీలను శనివారం ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో మహేంధర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపిడివో కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి గూర్చి చర్చించి పలు సూచనలు చేశారు.

## నేడు జమ్మికుంటలో.. బహుజనుల సినిమా విడుదల

**బయోపిక్ ప్రవీణ్ ఐపిఎస్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఆరోజుల్లో ఉన్నత విద్యలు చదివి, ఉద్యోగ ఉపాధి లేక అడవి బాట పట్టిన బిడ్డలను.. జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చి ప్రజాస్వామ్యంపై విశ్వాసం కల్పించిన పోలీస్ ఉన్నతాధికారి చేసిన కృషి ఫలితమే.. బయోపిక్ ప్రవీణ్ ఐపిఎస్ బహుజనుల సినిమా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా విడుదలవుతున్నది. జమ్మికుంట పట్టణంలోని హరిహర థియేటర్‌లో ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ ఆకినపల్లి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పోలీస్ అధికారి డిజిపిగా, గురుకుల విద్యసంస్థ కార్యదర్శిగా పనిచేసి, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ విద్యార్థినీ, విధ్యార్థుల ఎదుగుదల కోసంలాయన పడిన తపన.. ఆయన చేసిన కృషి వేలాది మంది విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాల వైపు నడిపించిన యదార్ధగాథలను ఈ చిత్రంలో కళ్లకు కట్టినట్లు చూపిస్తారని శిరీష అన్నారు. డిజిపి స్థాయి ఉద్యోగాన్ని వదిలి.. బడుగు వర్గాల కోసం బహుజన సమాజ్ పార్టీ పగ్గాలు చేతపట్టి ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ జీవిత యదార్ధ గాథనే ఈ సినిమా ఇతివృత్తమని శిరీష పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సినిమా చూసి ఆశీర్వదించాలని శిరీష విజ్ఞప్తి చేసారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు

**- కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ 8వ వార్డులో 25లక్షల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో పోతగల్ ఆర్అండ్‌బి రోడ్డు నుంచి బేడ బుడగ జంగాల కాలనీ నుంచి పెద్దమ్మల కాలనీ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే దళిత, గిరిజనుల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే వారు పాలకులు కాదని, సేవలకుని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నింటా అక్రమాలు, స్కామ్‌లే జరిగాయని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతా పారదర్శకంగా జరుగుతుందని అన్నారు.

కాగా మా కాలనీలో గతంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే సిసి రోడ్డు పనులను ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గుండం నర్సయ్యను, ఎంపిటిసి గుండెల్ని



శ్రీనివాస్ గౌడ్‌ను కాలనీవాసులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నరసింహులు, బిసి సెల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల, పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సమ్మక్క సారలమ్మ జాతరను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకొని, శాంతి భద్రతలకు సహకరించాలని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రాంతంలోని కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. జాతర మనందరి జాతర అని, అమ్మవార్లకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, జాతరలో భక్తుల సౌకర్యార్థం అధికారులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, యువత సమన్వయం చేసుకొని జాతరను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని అన్నారు. వివిధ ప్రాంతాల




నుంచి భక్తులు లక్షల్లో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తారు కనుక వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కమిటీ సభ్యులు, యువత, స్థానిక ప్రజలు పోలీసులు కలిసి పని చేస్తే జాతరను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని, ముఖ్యంగా యువత సహకరించాలని ఎసిపి అన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, తాగునీటి ఏర్పాట్లు, స్నానాల ఘాట్ పరిశీలన, అక్కడ కావాల్సిన ఏర్పాట్లు, విద్యుత్ లైట్స్ సౌకర్యం, సిసి కెమరాలు, వీడియో కెమరాల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన వాటిపై చర్చించి, పలు సూచనలు చేశారు. సుల్తానాబాద్ సిఐ జగదీష్, జూలపల్లి ఎస్ఐ శ్రీధర్, పొత్కపల్లి ఎస్ఐ జి.అశోక్ రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్, సుల్తానాబాద్ ఎస్ఐ వినిత, సర్కిల్ పరిధిలోని జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందినన గొట్ట హరీష్ (25) అనే యువకుడు శుక్రవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు. గత కొంత కాలంగా మద్యంకు బానిసైన హరీష్ తరుచూ అందరితో గొడవ పడే వాడని, ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన, తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు తండ్రి రవీందర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

నేడు ముస్తాబాద్, పోతుగల్, బందనగల్, మోహినికుంట, నామాపూర్ 33/11కెవి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో ఎన్‌పిడిసిఎల్ వారి విద్యుత్ పనులలో భాగంగా విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ముస్తాబాద్ సెస్ ఎఇ విష్ణు తేజ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు ఈ అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 ఎస్అండ్‌డి సెక్షన్‌లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు దాసరి శ్రీనివాస్, రాజమౌళి, బొడ్డు రమేష్, లింగారెడ్డి, రాకేష్ కుమార్, గెల్లు సదయ్య, రామ్ కుమార్, రాజేశం, ప్రవీణ్, మల్లికార్జున్, మంత్రి రవీందర్, రామకృష్ణయ్య, రాజేష్, వినయ్, శ్రీధర్, గోపికృష్ణ, వెంకటేష్, విజయ భాస్కర్, శ్రావణ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సింగరేణి కారుణ్య నియామకాల కారణ జన్ముడు, 4 కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన యోధుడు, ఉద్యమ సింహం, తెలంగాణ రాష్ట్ర జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు.

## బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ఈ నెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. ముస్తాబాద్ మండల బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్‌తో కలిసి నాయకులు కార్యక్రమ విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షుడు అంజా గౌడ్ నాయకులతో చర్చించి, బూత్ కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు శాలువాలు కప్పి నాయకులు ఘనంగా సన్మానించారు.

## కాట్నంలోని బొక్కలు దొంగతనం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పాత జెండా వాడలో ఇటీవల గుండె పోటుతో కొందరు మృతి చెందారు. శనివారం మార్కండేయకాలనీలోని శ్మశాన వాటికలో గుర్తు తెలియని ఇద్దరు మహిళలు, ఒక యువకుడు ఆటోలో వచ్చి చనిపోయిన వారి కాట్నంలోని బొక్కలను వెతుకుతూ ఎత్తుకెళ్తుండగా, ఒక యువకుడి కంట పడ్డారు. దీంతో ఆ యువకుడు పోలీసులకు సమాచారం అందించాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెద్దపల్లి వార్త



## జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ఆర్డర్స్ అందజేత



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వకీలుపల్లి గని నుంచి ఓసిపి 3కి అండర్ గ్రౌండ్ ఉద్యోగులను సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌గా డిజిగ్నేషన్ మార్చి ఏవిధమైన అవతవకలకు తావు లేకుండా ఆర్డర్స్ ఇప్పించడం జరిగిందని సింగరేణి అధికారులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆర్డర్స్ కాపీలను ఉద్యోగులకు అందజేశారు. గతంలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌గా ఇవ్వాలంటే చాలా అవకతవకలు జరిగేవని, అలా కాకుండా నిష్పక్షపాతంగా మెరిట్ ప్రకారం ఆర్డర్స్ ఇప్పించి రిలీవ్ ఆర్డర్స్ అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వికెపి పిఓ శ్రీనివాస్, ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ బొట్ల సంపత్, ఫిట్ సెక్రటరీ బొంత రాజు, నాయకులు నాగరాజు, మధు, వేణు తదితరులున్నారు.

## ఫిబ్రవరి 20లోపు అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డులకు దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషి, ప్రతిభ కనబరిచిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందిస్తుందని, అర్హులైన వారు అవార్డుల కోసం ఫిబ్రవరి 20లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తులను మెయిల్ ద్వారా గానీ, హార్డ్ కాపీని హైదరాబాద్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఫిబ్రవరి 20లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు జిల్లా కలెక్టరేట్‌లోని రూం నెంబర్ 114లో గల మహిళ, పిల్లలు, దివ్యాంగుల, వయో వృద్దుల శాఖ కార్యాలయంలో లేదా 9440852495 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెర్క శ్యామ్‌కు మద్ధతు తెలిపిన పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం పెద్దపల్లి న్యాయవాదులతో స్థానిక వైట్‌హౌస్‌లో శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎంపీ ఎన్నికల్లో స్థానికుడు, విద్యావంతుడు, ఈ ప్రాంత సమస్యల పట్ల అవగహన ఉండి, పరిష్కరించగలిగే సామర్థ్యం ఉన్న నాయకుడు అయిన పెర్క శ్యాంకు పూర్తి మద్ధతు ఉంటుందని పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. యువ నాయకుడైన శ్యాం పోటీ చేయడంపై న్యాయవాదులు హర్సం వ్యక్తం చేశారు.

# సెయింట్ మదర్ థెరిసాలో విద్యార్థుల ఔదర్యం

– అనాథ పిల్లలకు నిత్యవసర వస్తువుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండల పరిదిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ థెరిస్సా ఇంగ్లీష్‌మీడియం పాఠశాల విద్యార్థులు ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఆ చిన్నారి విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకల కోసం జమ చేసుకున్న ప్యాకెట్ మనీ నుండి అనాథ పిల్లలకు చేయూతనివ్వాలనే సంకల్పంతో వారికి నిత్యవసర వస్తువులను పంపిణి చేశారు. ఈ మేరకు రామడుగు మండల పరిదిలోని వెలిచాల గ్రామంలోని ప్రశాంత్‌భవన్‌ను సందర్శించి అందులోని బాల బాలికలకు నిత్యవసర వస్తువులను పంపిణి చేశారు. ఈ విద్యార్థులు చిన్నారి విద్యార్థులతో కరాచలనం చేస్తూ తమ పరిచయాలను చేసుకుంటూ మీకు మేమున్నామని భరోసాను కల్పించారు. అనాథ పిల్లలతో వారు కలిసిమెలిసి ఆటపాటలతో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్ సరస్వతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలకు



ఎదగాలని సూచించారు. ప్రశాంత భవనంలో సేవలందిస్తున్న సిబ్బందిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ డైజో పాఠశాల ఉపాధ్యాయులు కుర్మచలం రత్నాకర్, విజయశ్రీ మార్త లిల్లి, సిరియల్, పలువురు ఉపాధ్యాయ సిబ్బంది ప్రశాంత్‌భవన్ సిబ్బంది సెరిల్, మేరి, రోస్, అనూష పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు చొప్పదండి లయన్స్ క్లబ్ చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

రామడుగు మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన అనాథ పిల్లలకు చొప్పదండి లయన్స్ క్లబ్ చేయుత నందించి మానవతను చాటుకున్నారు. ఈ మేరకు దైవాల పావని గతములో మరణించగా భర్త పర్శారం ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతిచెందారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కాగా తల్లిదండ్రులు మృతి చెందడంతో వారి కూతుర్లు అక్షర, క్రితిక అనాదాలుగా మారారు. ఈ నేపథ్యంలో చొప్పదండి లయన్స్ క్లబ్ మానవత్వాన్ని చాటుకుని 29వేల రూపాయల



నగదును వారికి గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావుపల్లి గ్రామస్తులు లయన్స్ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి దూస రాము, కోశాధికారిమామిడి రాజేష్‌పవార్, జిల్లా అదనపు కార్యదర్శి మెరు భద్రేశం, లయన్స్ పెద్ది లక్ష్మికాంతం, కొల్లూరి ఆనందం, తొడుపునూరి లక్ష్మయ్య, చింతల రవి, కొల్లూరి జితేందర్, తొడుపునూరి సత్యనారాయణ, కొల్లూరి ఆంజనేయులు, పెద్ది సత్యనారాయణ, గౌడ సంఘం నాయకులు పొన్నం వీరాగౌడ్, దైవాల తిరుపతి గౌడ్, దైవాల మల్లేశం గౌడ్, అడ్వకేట్ కత్తి మధుగౌడ్, తెలుగుప్రభ దినపత్రిక నియోజకవర్గ ఇంచార్జీ కందుల స్తైలాబ్‌గౌడ్, మాజీ వార్డు మెంబర్ శ్రీరాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పూలే చిత్రపటానికి పాలాబిషేకం చేసిన నేతలు



చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర శాసన సభలో కుల గణనకు ఏకగ్రీవ ఆమోదం తెలుపగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో మండల బిసి సెల్ అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బిసి సంఘం నేతలు పూలే చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ హజారై మాట్లాడుతూ బిసి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తీర్మాణాన్ని ప్రవేశపెట్టిన బిసి సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లిసత్యంలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్త సుదాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, బిసి సెల్ ఉపాధ్యాక్షులు మునిగాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్‌గౌడ్, నాయకులు గుంటి స్వరూప, కడారి శంకర్, బాలకిషన్, నిజానపురం చందు, పెరుమాండ్ల రవి, సంబోజి సునిల్, సత్తు శ్రీనివాస్, ఈర్లస్వామి, భూస బీమయ్య, నల్లాల అఖిల్, కుకట్ల రాజేష్, కొలపూరి శ్రీకాంత్, తొడేటి విద్యాసాగర్, కునమల్ల రాజశేఖర్, రాజన్నల తిరుపతి, మారం శ్రీనివాస్ యాదవ్, నూనేశేఖర్, తాండ్ర వేణుగోపాల్, గుండేటి విజయ్, కళ్యాణపు శ్రీనివాస్, పురం చింటూ, నిట్టు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెగడపల్లి – ప్రభాతవార్త :

పెగడపల్లి మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కర్ణాకర్ రావు, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, కౌశెట్టి సత్తయ్య, అందె వెంకటేశం, కోరుకంటి రాజేశ్వర్ రావు, మేరుగు శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, తిర్మని నర్సింహరెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, వెల్మ సత్యనారయణ రెడ్డి, జానీ పాషా, ఇరుగురాల అజేయ్, బొమ్మెన స్వామి, నగావత్ తిరుపతి నాయక్, రహీం, పలుమారు విజయ్‌యాదవ్, బత్తుల ప్రదీప్, మడిగల తిరుపతి, సొల్లేటి సంతోష్, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

– మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను ఏర్పరిచి పాలక వర్గం తమ సిబ్బంది సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పరిచి గ్రామంలో 30 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. పట్టణమంతా క్షుణ్ణంగా పరిశీలించి అబివృద్ధికి సంబందించిన ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. పట్టణవాసులు సహకరించాలని కోరారు.



# చొప్పదండి వార్త



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దాసరి రాజయ్య గత కొద్ది రోజుల క్రిందట మృతిచెందగా కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆ కుటుంబానికి బియ్యాన్ని నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ బీసవేని రాజశేఖర్ గౌడ్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ముద్దం కుమార్, సంకరి మోహన్, మండల తిరుపతి, కొలపురి ఆజయ్, కొమ్ము మల్లేశం, జంపాల ప్రవీణ్, కునమల్ల ప్రవీణ్, సందవేణి తిరుపతి, రామడుగు ప్రవీణ్, మదిర రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి సూచనతో నిత్యవసర వస్తువులు అందజేసినట్లు తెలిపారు.

## స్వయం ఉపాధిపై ప్రత్యేక శిక్షణ



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని 1వ వార్డులో గల తొగరుమామిడికుంటలో విశ్వప్రగామి ట్రస్టు ఆధ్వర్యంలో స్వయం ఉపాధిపై శిక్షణ శిబిరం నిర్వహించారు. సంస్థప్రతినిధి సీనియర్ కో ఆర్డినేటర్ మట్టెడ ప్రవీణ్‌కుమార్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఫెసిలిటేటర్ నిట్టు రాజేశం హైజాక్, వయోజన విద్యకేంద్రాల ఉపాధ్యాయులు జ్యోతి, ప్రసన్న, శిరిషా, మహేష్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, పట్టణశాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడ్డం చుక్కారెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, మావురం మహేష్, నరేష్‌రావణ్, ముద్దం కుమార్, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మినుపాల తిరుపతిరావు, జాడి చంద్రయ్య, వెల్మనాగిరెడ్డి, దండెక్రిష్ణ, ఎండి షఫిక్ రహమన్ పాషా, కొక్కుల రాంమోహన్, మావురపు యువరాజు, పెద్దెల్లి అనిల్, పలువురు టిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



వేముడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేములవాడ నియోజక వర్గ పార్టీ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు నాయకత్వంలో రాజన్న సన్నిధిలో స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజన్న ఆలయం ముందు కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థం మాధవి, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, యాచమనేని శ్రీనివాస రావు, నరాల శేఖర్, గోలి మహేష్, కో ఆప్షన్ సభ్యులు బబూన్, నాయకులు రామ తీర్థపు రాజు, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, సలీం, కందుల క్రాంతి కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ముద్రకోల వెంకటేశం, మల్లేశం, వెంకట్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్ కుమార్, వాసాల శ్రీనివాస్, అంజత్ పాషా, అక్రం పాషా, హింగే కుమార్, లైశెట్టి మల్లేశం, భాస్కర్ రావు, పెంట బాబు, దేవరాజు, బత్తుల మహేందర్ యాదవ్, పెరుమాండ్ల రవి చందర్ గౌడ్, లిక్కిడి మహేందర్, ఇబ్రహీం, కర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## యాదాద్రి ఆలయం తరహాలో రాజన్న ఆలయంలో విఐపి భక్తులకు బ్రేక్ దర్శనం

వేముడ, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయంలో విఐపి భక్తులకు బ్రేక్ దర్శనాల ఏర్పాటు కోసం ఆలయ అధికారులు ఏఈఓ బి.శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, మహేష్, ఇంజనీరింగ్ అధికారి నాగరాజులు వెళ్లి అక్కడ విఐపి బ్రేక్ దర్శనాల విధి విధానాలు పరిశీలించారు. వీరికి యాదాద్రి ప్రొటోకాల్ అధికారులు ఏఈఓ రాంమోహన్, పర్యవేక్షకులు రాజన్ బాబులు వివరించారు.

## ఇన్‌స్పైర్ రాష్ట్ర స్థాయి ప్రదర్శన పోటీలలో రాణించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఇన్‌స్పైర్ రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ ప్రదర్శన పోటీలు 2022-23కు గాను జిల్లా నుంచి 7 వినూత్న ఆవిష్కరణలు ఎంపికైనట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి తెలిపారు. ఈ మేరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని, ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను శనివారం వెల్లడించారు. త్వరలో జరిగే ఎస్‌ఎల్‌ఇపిసిలో విద్యార్థులు రాణించాలని డిఇఓ ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగినేడుకు చెందిన రంగు కీర్తన, సిహెచ్.రవికుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు జూలపల్లికి చెందిన పిట్టల శ్వేత, తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల ధర్మారంకు చెందిన బొంకూరి తమన్నా, పూరెల్ల సిద్ధార్థలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపూర్‌కు చెందిన ఉప్పులేటి లాస్య, ఎంజెపిటిబిసి డబ్ల్యూఆర్ఇఎన్ బాలికలు రామగుండంకు చెందిన దిడ్డి స్పందనలు రూపొందించిన వినూత్న ఎగ్జిబిట్స్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన గైడ్ టీచర్లను డిఇఓ మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావులు అభినందించారు. అలాగే ప్రస్తుత విద్యా సంవత్సరానికి 70 మంది విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలి

– అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గోదావరిఖని ఎసిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పని తీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో 5ఎస్, ఫంక్షన్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోలివాడ గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రదేశాన్ని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండం సిఐ టి.ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో అంతర్గాం ఎస్ఐ వెంకటే, అంతర్గాం తహశీల్దార్ రాంమోహన్, జాతర టెంపుల్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి తదితరులున్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర టిఎన్‌జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్

వేముడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని రాష్ట్ర టిఎన్‌జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. వీరి వెంట టిఎన్‌జీవో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్.హరికిషన్, కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, గుండి హరిహరనాథ్, రాజశేఖర్, అలీ, శంకర్, సంకపెల్లి పవన్, ఈవిఆర్ భీమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.** మాజీ సిఎం కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర సాధన ఉద్యమ రథ సారథి కెసిఆర్ అని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జడల సురేందర్, మండల యూత్ అధ్యక్షులు కోయడ విక్రం గౌడ్, మున్సిపల్ కౌన్సెలర్లు పస్తెం హనుమంతు, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, బెక్కం అంజమ్మ ప్రశాంత్,కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం, జావిద్‌లతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## కన్న తండ్రిని చంపిన కసాయి తనయుడి అరెస్ట్

– వివరాలను వెల్లడించిన పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** మద్యానికి బానిసగా మారి, కుటుంబ సభ్యులను నిత్యం వేధిస్తుండటంతోనే భరించలేక కుమారుడే తండ్రిని హత్య చేసినట్లు పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. శనివారం ఎసిపి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేటకు చెందిన యాదగిరి ఒదెలు (55) వ్యసనాలకు అలవాటు పడి తిరుగుతూ ఇంటోల వారిని నిత్యం వేధింపులకు గురి చేసే వాడని, శుక్రవారం రాత్రి సైతం ఇరువురి మధ్య గొడవ జరిగిందని, దీంతో సహనం కొల్పోయిన అతని కొడుకు యాదగిరి రాజశేఖర్ ఆవేశంలో కూరగాయాలు తరిగే కత్తితో పలు మార్లు చాతిలో పొడవటంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందినట్లు వివరించారు. మృతుని భార్య లసుమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, 24గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎసిపి తెలిపారు. కేసు త్వరితగతిన చేధించిన సిఐ రాసూరి కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేష్ వర్మను ఎసిపి అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

– సింగల్ విండో డైరెక్టర్‌తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకుల చేరిక

– కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సింగల్ విండో డైరెక్టర్ అల్గం నిర్మల పాపయ్యతోపాటు బిఆర్ఎస్ నాయకులు అల్గం రాజయ్య, అల్గం రాజేష్, జబ్బార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో హైదరాబాద్‌లో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా, కండువాలు కప్పి మంత్రి శ్రీధర్‌బాబు పార్టీలోకి ఆహ్వానించారు. అల్గం నిర్మల పాపయ్య చేరికతో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డిపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టడంతో కాంగ్రెస్ డైరెక్టర్లు పది మంది మెజారిటీగా నిలిచారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చం రావు, పూదరి సర్వేష్, గుజ్జ గోపాల్ రావు తదితరులున్నారు.

# మంథని మున్సిపల్ అవిశ్వాస విజయంలో ఇనుముల కీలకపాత్ర

## – మంత్రి ఆదేశంతో అన్ని తానై నడిపించిన సతీష్

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టి దానిని విజయంతంగా పూర్తి చేసి మంథని మున్సిపల్‌లోని అవినీతి పాలనకు తెరదించిన కార్యక్రమానికి మంత్రి శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు అన్ని తానై నడిపించి విజయవంతంగా అవిశ్వాస తీర్మాణాన్ని నెగ్గించిన డిసిసి అధికార ప్రతినిధి మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్‌ను పలువురు అభినందిస్తున్నారు. మంథని మున్సిపాలిటిలో గత నాలుగు సంవత్సరాల నుండి జరుగుతున్న నియంతృత్వ పరిపాలనపైన విసుగుచెందిన కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పుకోవటంలో సతీష్ కీలక పాత్ర పోషించాడు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా కీలక భాద్యతలను చేపట్టిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలు, సూచనల మేరకు మంథని మున్సిపాలిటి లోని 11మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లలో 7గురు కౌన్సిలర్లను కాం గ్రెస్ పార్టీలోకి తీసుకరావటంలో ఇనుముల సతీష్ తనదైన శైలిలో వ్యవహారం చేశారు. సతీష్ చేసిన మంత్రాంగానికి 7గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీలో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో పార్టీలో చేర్చారు. అనంతరం కాం గ్రెస్ పార్టీలోని ఇద్దరు కౌన్సిలర్లతో కలసి ఈనెల 1వ తేదిన జిల్లా కలెక్టర్‌కు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లపైన అవిశ్వాస తీర్మాణం నోటీసును అందించారు. అవిశ్వాస తీర్మాణం నోటీసు ఇచ్చే క్రమంలో కూడ ఇనుముల సతీష్ వారి వెంట ఉండి అనంతరం వారిని 15రోజుల పాటు క్యాంపుకు తరలించారు. ఫిబ్రవరి 16వ తేదీన అవిశ్వాసంపైన ప్రత్యేక సమావేశాన్ని కలెక్టర్ ఏర్పాటు చేయగా 16వ తేదీ అవిశ్వాస ప్రత్యేక సమయం వరకు మున్సిపల్ కౌన్సిలర్లను తన ఆధీనంలో ఉంచుకుని సమావేశానికి తీసుకవచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై పెట్టిన అవిశ్వాసం నెగ్గేవిధంగా దగ్గరుండి చూసుకున్నారు. మంథని మున్సిపాలిటిని బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవటంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు 'అపరేషన్ అవిశ్వాసం ' విజయవంతంగా పూర్తి చేసిన ఇనుముల సతీష్‌ను పలువురు అభినందిస్తున్నారు.



# మంథని వార్త

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

మంథని - ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు స్థానిక మాతాశిశు ఆసుపత్రిలోని గర్భిణీలకు, తల్లులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఆసుపత్రి ఆవరణలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార యక్రమంలో మంథని జడ్పీటీసీ తగరల సుమలత శంకర్‌లాల్, నాయకులు ఆకుల కిరణ్, మాచిడి రాజుగౌడ్, గొబ్బూరి వంశీగౌడ్, దేవళ్ల విజయ్‌కుమార్, కౌన్సిలర్లు ఆరెపల్లి కుమార్, కాయిత సమ్మయ్య, ఎంపిటిసిలు చెరుకుతోట ఓడెలు, పెగడ శ్రీనివాస్, వేల్పుల గట్టయ్య, ఆసిఫ్, ఇర్ఫాన్, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వామన్‌రావు దంపతులకు నివాళులు

మంథని - ప్రభాతవార్త

న్యాయవాద దంపతులు గట్టు వామన్‌రావు నాగమణి దారుణ హత్య జరిగి మూడు సంవత్సరాలు పూర్తయినను నిందులకు శిక్షలు ఖరారు కాకపోవటం విచారకరమని వామన్‌రావు దంపతుల హంతకులకు కఠిన శిక్షలు పడాలని బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా నివాళులు ఆర్పించారు. శనివారం గట్టు వామన్‌రావు దంపతుల మూడవ వర్ధంతిని పురస్కరించుకుని బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద దంపతుల ఆత్మకు శాంతి చేకూరాలంటే హంతకులకు చట్టం ప్రకారం కఠిన శిక్షలు పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోషియేషన్ అద్యక్షుడు కర్నె హరిబాబు, సీనియర్ న్యాయవాదులు చందుపట్ల రమణకుమార్‌రెడ్డి, న్యాయవాదులు బొట్ల ఆంజనేయులు, కట్కం శ్రీనివాస్, ఉప్పు సుబాష్, రాచర్ల రాజేందర్, ఆర్ల నాగరాజు, శశిభూషణ్‌కాచే, ఇనుముల సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టులో అటవీ వన్యప్రాణుల చట్టాలపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



అటవీ ప్రాంతంలోని వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కొడిమ్యాల రేంజ్ అధికారి బి. లత అన్నారు. శనివారం మల్యాల మండలం కొండగట్టులో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ చట్టాలపై వివరిస్తూ ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వన్య ప్రాణులను వధించిన అటవీ ప్రాంతంలో చెట్లు నరికిన కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. అటవీ సంపదను కొల్లగొట్టి వన్యప్రాణులను వదిస్తే తమకు సమాచారం తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ అధికారి మౌనిక, డిప్యూటి రేంజ్ అధికారి ఎండి. ముషీర్, అహ్మద్ సిద్దికి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రత్నమ్మ, కొండగట్టు ఫారెస్ట్ బీట్ అధికారి సాయిరాం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, ఆనంద రావు, అశ్విని, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఆసుపత్రి అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహర శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ రాజ్, పరికిపండల నరహరి స్వగ్రామమైన బసంతనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి సన్మానించారు. సింగరేణి అధికారుల సంఘం ఎన్నికల్లో కేంద్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన కిరణ్ రాజ్‌ను ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ నిర్వహకులు పరికిపండ్ల రాము, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఇంగ్లీష్ వెంకన్న, మూగల మహేష్, ఆవునూరి సుమన్, మంతెన రాంబాబు తదితరులున్నారు.



# సమ్మక్క సాలరమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎసిపి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సమ్మక్క సారలమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, కమిటీ సభ్యులు సహకరించాలని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి బ్రిడ్జీ వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం, పరిసరాలను, స్నానాల ఘాట్ ప్రాంతంను ఎసిపి గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ప్రసాద రావు, ప్రమోద్ రావులతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ జాతరకు వేలల్లో భక్తులు హాజరై మొక్కులు సమర్పించుకుంటారని, జాతరకు అధిక మొత్తంలో భక్తులు రావడంతో సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని, అలాగే ప్రమాదాల సైతం జరిగే అవకాశాలుంటాయని, పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాతరలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహాంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్ తదితరులున్నారు.

# కోల్ ఇండియా ప్రిన్సిపల్ సెక్రటరీ, సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన పెర్క శ్యాం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**కోల్ ఇండియా ప్రిన్సిపాల్ సెక్రటరీ అమృత్ లాల్ మీనాను, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెర్క శ్యాం పలు కార్మిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా నూతన భూగర్భ గనులు ప్రారంభించి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# అయుర్వేద మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఏరియా ఆధ్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆర్‌సిఓఎ క్లబ్‌లో ఆయుర్వేద మెడికల్ క్యాంప్‌ను రేపు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిస్తున్నారని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పారిశ్రామిక ప్రాంత ప్రజలు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## యువత సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్.. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

యువత సంక్షేమానికి పాటుపడతామని చెబుతూనే యువజన సర్వీసులు, క్రీడలకు బడ్జెట్‌లో నిరాశ జనకంగా కేటాయింపులు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యోగాల నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి. నరేష్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి. నరేష్ పటేల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం యువత సంక్షేమానికి అన్యాయం చేసిందని చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి బడ్జెట్ లోనే యువజనుల సర్వీస్ శాఖకు సరైనా బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం అన్యాయం అన్నారు. విద్యారంగానికి ఆశించిన మేరకు బడ్జెట్ కేటాయింపులు లేవని, ఉన్నత విద్య, పాఠశాలలు, యూనివర్శిటీలు మరింత సంక్షోభంలో ఉన్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దమల్ల చరణ్, ఎలుక సాయి, పర్లపల్లి జీవన్, సిద్ధు, స్వాగత్ బాలు, సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో మాజీ సిఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు శనివారం మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధావా రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించి మొదటి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తిగా కొనియాడారు. రాబోయే కాలంలో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. దీనికి ముందు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముత్తయ్య, నర్సయ్య, రమేష్, సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేక్‌ను టిఆర్ఎస్‌వై నియోజకవర్గ నాయకులు ఒజ్జల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్‌లు కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌వై ఉపాధ్యక్షుడు శ్యాంప్రసాద్, ప్రణయ్, మనోజ్, నర్సయ్య, శ్రీధర్, పెద్ద నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

**జగ్గాసాగర్‌లో...**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని రామాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌సీనియర్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్, రాజేష్, లక్ష్మణ్‌గౌడ్, ముత్తన్న, నర్సింలు, రవి, గంగారెడ్డి, అంజయ్య, డా.బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ముత్యంపేటలో...**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పలువురు ప్రజాప్రతినిధులు శనివారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గౌరు నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేష్, విజయ్, గంగానర్సయ్య, రంజిత్, నాగరాజు, అజయ్, సత్తన్న, వినోధ , రాజు ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బద్దం గోపి, జాజాల జగన్‌రావు, దెశెట్టి జీవన్, నేమూరి నరేష్, విక్రమ్‌రెడ్డి, విపుల్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు గణపతికి జీర్స్ సేవ పురస్కార్ అవార్డు



మల్లాపూర్ - ప్రభాతవార్త :

జాన్స్ ఇంటిగ్రేడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జీర్స్ సేవ పురస్కార్ అవార్డు 2024 ప్రధానోత్సవంలో భాగంగా వెంకట్రావుపేట్ ముద్దు బిడ్డ, మాజీ సర్పంచ్ జీర్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మెన్ అంగడి ఆనంద్ చేతుల మీదుగా మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు గణపతి విష్ణువర్ధన్ రాజుకు జిల్లా స్థాయి సేవ పురస్కార్ అవార్డును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మి, నర్సింహరావు, జడ్పివైస్‌చైర్పర్సన్ హరిచరణ్‌రావు, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లు శనివారం నిర్వహించారు. ఇట్టి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి పరీక్షను ఫిజికల్ సైన్స్ ఫోరం, బయోసైన్స్ ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా సంయుక్తంగా నిర్వహించగా వర్షకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన హాసిని 8వ తరగతి విద్యార్థిని అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా హై స్కూల్ హెచ్ఎంతో పాటు గ్రామస్థులు, ఉపాధ్యాయులు విద్యార్థిని హాసినిని అభినందించారు.

## ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద శనివారం తెలంగాణ తొలి సిఎం, తెలంగాణ ఉద్యమ రథసారధి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్, గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మనోహర్ రావు, కనపర్తి లింగారావు, దిలీప్, భోగం వెంకటేష్, గుల్లి రమేష్, ముద్రగడ నవీన్, వార్డు అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, వీరస్వామి, రాజేష్, జమీర్, మధుసూదనరెడ్డి, కోడం రాజు, జెకె, ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేపట్టాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ సూచించారు. గోదావరిఖని గంగానగర్‌లోని గోదావరి సమీపంలో గల సమ్మక్క సారలమ్మ గద్దెల జాతర ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేసి, భక్తులకు ఇక్కట్లు ఎదురవ్వకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట కార్పొరేటర్లు, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజ్, కన్నూరి సతీష్ కుమార్, బాల రాజ్‌కుమార్, జాతర కమిటీ నిర్వాహకులు తదితరులున్నారు.

## నగర కమిషనర్‌ను కలిసిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.శ్రీకాంత్‌ను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, నాయకులు రేణికుంట్ల నరేంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థలోని పలు అవినీతి శాఖలను ప్రక్షాళన చేయాలని, పారిశ్రామిక ప్రాంతాన్ని, 50 డివిజన్‌లలో అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం




మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఇంట్లో దేవుడికి పూజ నిర్వహించిన సమయంలో వెలిగించిన దీపంతో ఇల్లు కాలిపోయి ప్రమాదవశాత్తు సిలిండ్ పేలి ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలైన సంఘటన మండలంలోని బండలింగాపూర్‌గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాళ్లోకి వెళితే బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర శంకర్ భార్య ఉదయం ఇంట్లో పూజ చేసి దేవుని చిత్ర పటం ముందు దీపం వెలిగించి పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్ళారు. అదే సమయంలో ఉల్లి గడ్డలు అమ్ముకోవడానికి కాలనీకి మహ్మద్ సాహిద్ రాగా శంకర్ ఇంట్లో ఉన్న సిలిండర్ నుండి మంటలు రావడాన్ని గమనించి మామూలు మంటలు అనుకుని ఆర్పడానికి నీళ్ళు పోయడానికి సిలిండర్ సమీపంలోకి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు సిలిండర్ పేలడంతో అక్కడే ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి సాహిద్‌ను మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందజేశారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి ఎస్సై రషీద్ పరిశీలించి ప్రమాదానికి గల గల వివరాలను సేకరించారు. గాయాలపాలైన సాహిద్‌ను వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహ్మద్ సాహిద్ చికిత్స కోసం దాతలు సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఈకెవైఎస్ పేరు మీద అదనపు వసూల్లు చేయడం ఆపివేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఎజెన్సీ వద్ద ఈకెవైఎస్ పేరు మీద రూ.220లు, పైప్ అని రూ.250లను ఎజెన్సీ నిర్వహకులు క్రమంగా వసూలు చేయడాన్ని పేదల పక్షాన మరిపెల్లి నర్సయ్య శనివారం ఖండించారు. ఈ మేరకు ఆయన 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ ప్రభుత్వం ఈకెవైఎస్‌ని ఉచితంగా చేయమని గ్యాస్ ఎజెన్సీలకు ఆదేశాలు జారీ చేసిన ఇక్కడ ఎజెన్సీ డీలర్లు కొందరు పేద ప్రజల నుండి అదనంగా డబ్బులు వసూలు చేసు _న్నారని ఇట్టి వసూళ్ళను వెంటనే ఆపివేయాలనితెలిపారు. అధికంగా పేద ప్రజల నుండి డబ్బులు తీసుకున్న ఏజెన్సీ నిర్వహకులు వెంటనే కస్టమర్ల_కు వెంటనే వాపాస్ ఇవ్వాలని లేని యెడల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కఠిన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తానని గ్యాస్ కస్టమర్‌లకు హామీ ఇచ్చారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరి చిన ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమితి మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కొడిమ్యాల దీపక్‌రాజ్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మగ్గిడి నంద కిషోర్, నాయకులు బైండ్ల శ్రీకాంత్, దాసరి మోహన్, సొల్లు ముత్యంరెడ్డి, నల్లూరి సాగర్, కనుక దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందేలా కృషి

**- టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం మండలంలోని గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం భవిష్యత్‌లో మంచి స్థానానికి చేరుకునేందుకు పాఠశాలలోని ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు సైతం కృషి చేయాలని, విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, పాఠశాలల్లో విద్యార్థులకు నేర్పే అంశాలను ఇంటి వద్ద పునరావృతం చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల పేరెంట్, టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఇందులో తల్లిదండ్రులు తమ ఫీడ్ బ్యాక్



తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పి తల్లిదండ్రులు డబ్బు వృథా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన వొడితల ప్రణవ్



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో రెండు రోజులుగా కొనసాగుతున్న శ్రీ శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలలో భాగంగా శనివారం ప్రతిష్ఠల జలాభిషేకంకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ రాగా ఆలయ కమిటి చైర్మన్ వాల బాలకిషన్ రావు, సభ్యులు, అర్చకులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠలకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవాలయాల ప్రతిష్ఠ ప్రజలకు తెలిసే విధంగా వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరాన్ని అభివృద్ధి చేయడంలో తోడ్పాటు అందించాలి

**- రామగుండం నగర నూతన కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సమయ పాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి నగరాన్ని అభివృద్ధి చేయడంలో తోడ్పాటు అందించాలని అధికారులను, సిబ్బందిని రామగుండం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ కోరారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల వారీగా అధికారులతో, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పన్ను వసూళ్లు మెరుగు పరిచేందుకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు సెలవు దినాల్లోనూ పని చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదని అన్నారు. వాయిదా వేయకుండా అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అంతకు ముందు గౌతమి నగర్‌లోని డిఆర్‌సిసి కేంద్రాన్ని సందర్శించారు. యంత్రాలను వినియోగంలోకి తీసుకు రావాలని సూచించారు. కంపోస్ట్ తయారీ పునరుద్ధరించాలని ఆదేశించారు.



సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సువరణ్, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా చేసిన విక్రయించిన కఠిన చర్యలు

**- 13.24 కిలోల గంజాయి స్వాధీనం**

**- ఇద్దరు నిందితుల అరెస్టు - జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** గంజాయి సరఫరా చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ పేర్కొన్నారు.గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ ఎక్స్ రోడ్ వద్ద,ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి,గొల్లపల్లి ఎస్సై సతీష్ వారి సిబ్బంది జె.వేణు,ఎండి హాలీం,సిహెచ్ లక్ష్మణ్,హోంగార్డు టీ.శ్రీను లు తనిఖీలు చేస్తుండగా ఇద్దరు గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకోవడం జరిగిందన్నారు.వారిని విచారించగా గత రెండు సంవత్సరాల నుండి నిందితులు మారంపల్లి లక్ష్మణ్,దొమ్మటి కార్తీక్‌లు గంజాయికి బానిసై గంజాయి లేకపోతే వింతగా ప్రవర్తిస్తుంటారు అయితే వారి ఖర్చులకి డబ్బులు లేకపోవడం వలన గంజాయి తక్కువ ధరకు తెచ్చి ఎక్కువ ధరకు అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని దాంతో వారిఖర్చులకు ఉపయోగించుకొని జల్సాలు చేయవచ్చునని నిందితులు నిర్ణయించుకున్నారు.గంజాయి దొరికే చోటు కోసం వారి స్నేహితుడు అయిన పెగడపల్లికి చెందిన అజయ్‌ని సంప్రదించగా ఒడిస్సా రాష్ట్రంలో నూకరాజు అనే వ్యక్తి దగ్గర గంజాయి లభిస్తుందని అతన వద్ద నుండి గంజాయిని తీసుకువచ్చి తాగగా మిగిలింది అమ్ముకుందామని అజయ్ చెప్పాడు.దీంతో నిందితులు టిఎస్ 11 ఈఎస్ 8312 అనే బైక్‌పై 14వ తేదినా బయలుదేరి 15వ తేదినా ఒడిస్సాలో నూకరాజు వద్ద నుండి 13.24 కిలోల గంజాయి,చెరాస్ 40 గ్రాములు 15000 కొనుగోలు చేశారు.అట్టి



గంజాయిని తీసుకొని బైక్‌పై భద్రాచలం,కరీంనగర్ మీదుగా అబ్బాపూర్‌కి వస్తుండగా సాయంత్రం 6 గంటలకు ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి,ఎస్సై సతీష్ సిబ్బంది తనిఖీల్లో భాగంగా వారి వద్ద నుండి 13.24 కేజీల గంజాయి 40 గ్రాముల చరాస్ దొరకడం జరిగిందన్నారు.మారంపల్లి లక్ష్మణ్,దొమ్మటి కార్తీక్‌లను శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు.అజయ్,నూకరాజులు పరారీలో ఉన్నారని తెలిపారు.నిందితులను పట్టుకొని గంజాయిని సీజ్ చెయ్యడంతో చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్పీ రఘుచందర్,టిఎస్ నాబ్ జిల్లా నోడల్ అధికారి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ధర్మపురి సిఐ రామ్‌నర్సింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై సతీష్,సిబ్బంది జె.వేణు, హాలీం, లక్ష్మణ్,రమేష్, వేణు,సిడిఆర్ వింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## మూడేళ్లకే మేడిగడ్డ మేడి పండులా మారింది

**- కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో జిల్లాకు ఒరిగిందేమీ లేదు**

**- పెద్దపల్లి జిల్లాలో ఒక్క ఎకరాకు సాగునీరు అందలేదు**

**- లక్ష కోట్లు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు**

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై మండిపడ్డ ఎమ్మెల్యే**

**- అసెంబ్లీలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు ఫైర్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** లక్ష కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. సాగునీటి ప్రాజెక్ట్‌లపై శనివారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసిన సందర్భంగా జరిగిన చర్చలో ఎమ్మెల్యే విజయ రమణా రావు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బిఆర్ఎస్ ఎటిఎంలా మార్చుకుందని, దోచుకొని దాచుకునేందుకు ప్రాజెక్ట్‌ను ఇష్టానుసారంగా నిర్మించారని విమర్శించారు. కట్టిన మూడేళ్లకు మేడిగడ్డ మేడిపండులా మారిందని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని నాటి కెసిఆర్ ప్రగల్భాలు పలికి ఆచరణలో చిత్తశుద్ధి చూపలేదని అన్నారు. అన్నారం బ్యారేజీ లీకేజీ, సుందిళ్లకు బుంగ ఏర్పడటం కెసిఆర్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని మండిపడ్డారు. పక్కనే ఉన్న మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గాల రైతులకు ఒక్క ఎకరాకు కూడా కాళేశ్వరం నీరు అందలేదని అన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించని అసమర్థ బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, ఓర్వలేక మాజీ సిఎం కెసిఆర్ ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని అన్నారు. నల్లగొండలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో జరిగిన అవినీతికి, తప్పిదాలపై అప్పటి సిఎం, మంత్రి బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీటి పారుదల రంగంపై శ్వేత పత్రం విడుదల చేసి, ప్రజలకు వాస్తవాలను తెలిపి ప్రజా పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కిందని అన్నారు. పెద్దపల్లి జిల్లా రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

## అత్యధిక ఉత్పత్తి సాధించిన ఆర్జీ ఓసిపి I

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 గని ఈ నెల 16న శుక్రవారం 10,500 టన్నులకు గాను 15,050 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులను ప్రోత్సహించడం, ప్రోత్సాహకాలు అందించడం ద్వారా అత్యధిక ఉత్పత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తిలో ఈ ఘనత సాధించేందుకు దోహద పడిన, కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్, ఉద్యోగులను, సూపర్ వైజర్లను, అధికారులను, దీనికి సహకరించి యూనియన్లను జిఎం ఎన్.సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.



## ఎఐటియుసి నాయకులు సిఐటియుని విమర్శించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం




గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణి కోల్ ఇండియాలో సమ్మె నోటీసు ఇచ్చి కేవలం ప్రెస్ మీట్‌కు పరిమితమై కార్మికుల వద్దకు వెళ్లి ప్రచారం చేయకుండా ఉండి నేడు సమ్మె సింగరేణిలో విజయవంతం కావడంతో మాకు ఎక్కడ పేరు రాదో అని ఎఐటియుసి నాయకులు సిఐటియుని విమర్శించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో సమ్మె విజయవంతం చేయాలని కోరింది నిజం కాదా, సమ్మె పోస్టర్లు విడుదల చేసింది నిజాం కాదా అన్నది కార్మికులకు చెప్పాలని, యాజమాన్యం ఎఐటియుసి, ఐఎన్‌టియుసిలను కార్పొరేట్‌కు పిలిచి మాట్లాడిన తరువాత ఏం జరిగిందోకార్మికులకు చెప్పకుండా సమ్మె రోజును సడన్‌గా నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాన్ని చేయడం వల్ల కార్మిక వర్గాన్ని అయోమయానికి గురి చేయడం మీరు కాదా అని సూటిగాప్రశ్నించారు. ఎవరు యాజమాన్యానికి గెలిచిన సంఘాలు అనుకూలంగా ఉన్నాయా, ప్రతి పక్ష సంఘాలు అనుకూలంగా ఉన్నాయో ఈ సమ్మెతో పూర్తిగా కార్మికులకు అర్థమైందని, రాబోయే కాలంలోకార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, ఎస్‌కె.గౌస్, నంది నారాయణ, శంకర్, జె.మల్లేష్, ఈద వెంకటేశ్వర్లు, ఎండి.రహీం ఖాన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

**– వృద్ధులకు పండ్లను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని అన్నారు. కెసిఆర్ నిండు, నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్‌లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, ఎంపిటిసిలటు దుర్గాప్రసాద్, బుస్స స్వప్న లింగం, నాయకులు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, వేణుగోపాల్ రావు, మాట్ల మధు, పెద్దూరు తిరుపతి, మదన్ రెడ్డి, శివ జ్యోతి, తిరుపతి రెడ్డి, సిలివేరి నర్సయ్య, అవధూత మహేందర్, చిరంజీవి, ఆగమ్ రావు, పరుశ రాములు, కందుకూరి రామ గౌడ్, నక్క రవి, కిష్టారెడ్డి, రమేష్, రెడ్డి పరశు రాములు, ఆంజనేయులు, అనిల్ గౌడ్, కనకరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన జడ్పిటిసి పుర్మాని మంజూల

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి జడ్పిటిసి పుర్మాని మంజూల భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, ఖచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. కెటిఆర్ ఇక్కడి ప్రాంతం వాడు కాదు కాబట్టే రంగ నాయక సాగర్ నీళ్లు ఈ ప్రాంతానికి తేలేదని ఆరోపించారు. మండలానికి నీళ్లను తెప్పించడానికి కెటిఆర్ ఆసక్తి చూపలేదని, సిద్ధిపేటకు మాత్రం ప్రయారిటీ ఇచ్చిందని అన్నారు. ఇక్కడి నీళ్లను సిద్ధిపేటకు తీసుకుపోయి వాళ్ల ప్రయోజనం చూసుకున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల సొమ్ముతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి, దోచుకొని దాచుకున్నారని అన్నారు. బిజెపి నాయకులు దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేసుడు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ, లింగాల భూపతి, వైద్య శివ ప్రసాద్, చక్రధర్ రెడ్డి, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరి నేని రాము, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మునిగెల రాజు, బాలసాని శ్రీనివాస్, చుక్క శేఖర్, గుగ్గిళ్ల భారత్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గణనపై మాట్లాడే హక్కు కవితకు లేదు



కథలాపూర్, ప్రభాతవార్త

10సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఎప్పుడైనా బీసీ గురించి ఆలోచన చేయలేదని, బీసీ గణనపై మాట్లాడే హక్కు మాజీ ఎంపీ కవితకు లేదని మున్నూరు కాపు రైతు విభాగం అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు బీసీ బిల్లును సభలో పెట్టగా దానికి సహకరించకపోగా విమర్శలు చేయడం సరికాదన్నారు.

## నాగరాజుకు జీర్డ్స్ సేవా పురస్కార్ అవార్డు



కోరుట్ల, ప్రభాతవార్త

భీమారం మండలంలోని గోవిందారాం గ్రామం లో జీర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందసిస్తున్న సామాజిక సేవకులను గుర్తించి వారికి అవార్డులను ప్రధానం చేశారు. పట్టణంతో పాటూ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎక్కడా ఏ ఫంక్షన్ జరిగినా అందులో మిగిలిన ఆహార పదార్థాలను వృధా చేయకుండా నిరుపేదలకు పంచుతూ ఆపద సమయంలో రక్తం అవసరం ఉన్న వారికి రక్తదాతలను సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్నరోగులకు ప్రాణదాతగా నిలుస్తున్నా సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజును గుర్తించి జీర్డ్స్ సేవా పురస్కార్ అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, బీఆర్ఎస్ ఇంచార్జీ లక్ష్మీనరసింహారావు, సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌దే

**– రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘతన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థులకు పాకెట్‌మనీ అందజేశారు. ఆశ్రమాల్లో అన్నదానం చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంతర్గాం మండలం విలేజీ అంతర్గాం గ్రామానికి చెందిన కాంపల్లి ఎల్లమ్మకు నూతన గృహాన్ని చందర్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరాయని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో తెలటంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే మొదటి స్థానంలోఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన చెప్పి కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చందర్ అన్నారు. పేదింటి పెద్దకొడుకుగా కెసిఆర్ నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన కెసిఆర్ నిండు నూరేళ్లు జీవించాలని, నా చివరి శ్వాస వరకు కెసిఆర్ అడుగు జాడల్లోనే నడుస్తానని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, నూతి తిరుపతి, పీచర శ్రీనివాస రావు, అడప శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, సింహాచలం రత్నాకర్, జాహిద్ పాషా, దాసరి ఎల్లయ్య, పిల్లి రమేష్, గడ్డం నారాయణ, జక్కుల తిరుపతి, అదర్సండే సమ్మారావు, అడ్లూరి రాములు తదితరులున్నారు.



## ఉచిత విద్యుత్‌కై ఆరెకటికె సంఘ భవనంలో ఆన్‌లైన్



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆరెకటికె సంఘ భవనంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్దిదారుల కోసం 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌కై ఆన్‌లైన్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6పథకాల్లో భాగంగా 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌కై విద్యుత్ అధికారులు ఆన్‌లైన్ చేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో లబ్దిదారులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్‌కు రైజింగ్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని రైజింగ్ స్కూల్‌కు చెందిన రాష్ట్ర స్థాయికి సీనియర్ లెవల్‌లో చిట్యాల నరిన్, జూనియర్ లెవల్‌లో మంద గంగోత్రి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన అబాకస్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో శ్రీహర్ష, అర్షద్ దనియాల్, శ్రీజ, అబ్దుల్ హది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని నిజామాబాద్ డీఈఓ దుర్గాప్రసాద్, జయసింహగౌడ్, మోహన్‌లు మెమొంటోలు, సర్టిఫికేట్‌తో అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు లికిత, సహరాజ్‌బేగం, మోహన్, ఉపాధ్యాయులు వెన్నెల, సుమయ్య, మమత, కవితలు అభినందించారు.

## పీఆర్భీయం కళాశాల వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పీబీ గార్డెన్‌లో పీఆరీ భ్యం కళాశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు విద్యార్థి విద్యార్థులపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. చిన్నచిన్న ఆవేశాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశయాలను ఆచరణలో పెడితే భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఎంపిపి బైరగోని లావణ్యలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు అడ్డు పెట్టి నిరాహార దీక్ష చేసి, తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తిగా కెసిఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి జలాలకు పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

శ్రీపాద గోదావరి జలాలు చందుర్తి మండలంలోకి శనివారం ప్రవేశించడంతో నర్సింగాపూర్ గ్రామంలో రైతులు శనివారం గోదావరి జలాలకు పూజలు చేశారు. మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గోదావరి జలాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.